8వ తరగతి విద్యార్థులకు..
ఉచితంగా ట్యాబ్‌లు..
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ.. నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

8వ తరగతి విద్యార్థులకు..
ఉచితంగా ట్యాబ్‌లు..
ప్రస్తుతం అందిస్తున్న 4,34,185 ట్యాబ్‌లతో కలిపి ఇప్పటివరకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న ఉపాధ్యాయులకు రూ.1,305.74 కోట్లవ్యయంతో 9,52,925 ట్యాబ్‌లు అందజేత..

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 16 వెల : 6.50

దేశానికే దిక్సూచిగా రాష్ట్రంలో డిజిటల్ విద్యా విధానాన్ని తీర్చిదిద్ది.. స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు కల్పిస్తూ..
వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ, జగన్ మామయ్య అందిస్తున్న కానుక..

## 8వ తరగతి విద్యార్థులకు..
# ఉచితంగా ట్యాబ్‌లు..
రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు
రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ..
నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..




8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందజేత.. ఇప్పుడు అందించే ట్యాబ్ లలో 11,12 తరగతుల కంటెంట్ కూడా లోడ్ చేసేలా ట్యాబ్ మెమరీ కార్డ్ సామర్థ్యం 256GB కి పెంచి మరీ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### ఉచిత ట్యాబ్‌లలో..
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లీష్, టోఫెల్ ప్రిపరేషన్‌లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా అన్ని ట్యాబ్‌లలో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) బాట్ (డౌట్ క్లియరెన్స్ బాట్) అప్లికేషన్ ..
- మన పిల్లలు సులభంగా విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి పొందేందుకు వీలుగా డ్యులింగో (DUOLINGO) యాప్ అన్ని ట్యాబ్ లలో ఇన్ స్టాల్ చేయబడింది..
- ఆన్‌లైన్ తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా ఏర్పాటు..

4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచితంగా అందిస్తున్న రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్
ఇక 11, 12వ తరగతులకు కూడా.. తద్వారా కంటెంట్ రూపేణా 34.3 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి..

### ఉచిత ట్యాబ్‌లలో..
- మెమరీ కెపాసిటీ పెంచడంతో పాటు ట్యాబ్ సంరక్షణ కోసం రగ్డ్ కేస్, టెంపర్డ్ గ్లాస్ వంటి అదనపు హంగులు..
- ట్యాబ్ లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్.. 3 ఏళ్ల పాటు సంపూర్ణ వారంటీ.. ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో లేదా మీ హెడ్మాస్టర్ కు ఇవ్వండి.. ఒక వారంలో రిపేర్ చేసైనా ఇస్తారు లేదా మార్చి వేరేదైనా ఇస్తారు..

## డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ..
## ప్రభుత్వ పాఠశాలల్లో 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.. 45 వేల స్మార్ట్ టీవీలు..

### ఐఎఫ్‌పి లు, స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్:
- డిజిటల్ విధానంలో బోధనకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతి గదిలో ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్, ఏపీ ఎస్ఈఆర్‌టి తయారు చేసిన ఈ-కంటెంట్ తో కూడిన 62వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్..
- 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఒకటి చొప్పున దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు ఏర్పాటు..
- ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో డిజిటల్ మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 45వేల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఫైబర్/బ్రాడ్ బాండ్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా వేగంగా అడుగులు..

### ఇంగ్లీషు మీడియం విద్య - సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు:
- పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన.. సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు..

- ఇంటర్నేషనల్ బాకలారియేట్ (IB) గ్లోబల్ బోర్డ్ సర్టిఫికేషన్‌తో అనుసంధానం ద్వారా మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ కాలేజీల్లో అయినా సీట్లు , ఏ దేశంలో అయినా ఉపాధి సులభంగా దక్కించుకునే అవకాశం.. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా ఫ్యూచరిస్టిక్ స్కిల్స్‌లో భాగంగా IoT, AI, మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ లిటరసీ, మెటావర్స్, డేటా అనలిటిక్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, LLM, VR, AR వంటి పరిజ్ఞానాన్ని అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### టోఫెల్ పరీక్షలు:
- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది ఇప్పటికే టోఫెల్‌ను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం.. 3వ తరగతి నుంచే తర్ఫీదు ఇస్తూ ప్రతి స్కూల్లో టోఫెల్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..



శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు



మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి "ఉచిత ట్యాబ్‌ల పంపిణీ" కార్యక్రమాన్ని 21 డిసెంబర్, 2023 ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విద్యారంగంపై చెరగని సంతకం..!

## జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల కాలంలో విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు

జగనన్న అమ్మ ఒడి

మన బడి నాడు-నేడు

జగనన్న విద్యా కానుక

జగనన్న విద్యా దీవెన

జగనన్న గోరుముద్ద

జగనన్న వసతి దీవెన..

ఇంగ్లీషు మీడియం విద్య.. CBSE మొదలు ఐబీ వరకు..

జగనన్న విదేశీ విద్యాదీవెన

సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ బైలింగువల్ టెక్స్ బుక్స్

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా




| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల్లో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| **పథకం పేరు** | **లబ్ధిదారుల సంఖ్య** | **అందించిన మొత్తం రూ. కోట్లలో** | **పథకం వివరాలు** |
| **జగనన్న అమ్మ ఒడి**<br>పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067 | లేదు |
| **జగనన్న విద్యా కానుక**<br>ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,367 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..)<br>సంవత్సరానికి దాదాపు రూ.1,900 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ, మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 4,417 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరుకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు"** మొదటి దశ / రెండో దశ<br>మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్)<br>22,344 (స్కూల్స్) | 3,669<br>8,000 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ**<br>ఏటా రూ.2,200 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,688 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)**<br>ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..**<br>8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో ట్యాబ్‌లు..<br>6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్..<br>ఇతర పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు.. | 9,52,925<br>(తరగతి గదులు) 62,000<br>(స్కూళ్ళు) 45,000 | 1,306<br>838 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ<br>**జగనన్న విద్యా దీవెన**<br>పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 11,901 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం 2016 నుండి పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన**<br>వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,276 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన**<br>QS వరల్డ్, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 408 | 107 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా**<br>చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 46,062 | 349 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | **రూ. 71,017 కోట్లు** | | |

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


మీరు నిజం ... మీ మాట నిజం
పచ్చగా ప్రగతి బాట
పట్టిన పల్లెలు,
ప్రశాంతమైన పట్టణాలు,
ఇవే రాష్ట్రంలో మార్పుకు,
సరికొత్త నిర్వచనం.
ఈ నిర్వచనాలు ఎప్పటికీ
వుండిపోవడానికి
మీరు నిజం ... మీ మాట నిజం
యావత్ భారతదేశం స్ఫూర్తి
పొందిన వాలంటరీ
వ్యవస్థతో ప్రజల్ని కంటికి
రెప్పలా కాచుకునే
ఈ ప్రయోగాత్మక పథకం
నిరంతరం సాగడానికి
మీరు నిజం ... మీ మాట నిజం
వృద్ధాప్యం ఏ ఒక్కరికి
శాపం కాకూడదని
నేనున్నానంటూ
తలుపుతట్టి
పలకరించి పంపిణీచేసే
ఆసరా పెన్షన్ ఎప్పటికి
కొనసాగేలా
మీరు నిజం ... మీ మాట నిజం
బడుగు బలహీనవర్గాల
బతుకుల్లో
రేపటి అభివృద్ధి
స్వప్నం సాకారమవడానికి
ఈ మార్పు ఇలాగే
కొనసాగడానికి
మీరు నిజం ... మీ మాట నిజం
బిడ్డల చదువులే
ఆస్తిగా భావించి
అమ్మఒడితో అండగా
నిలిచి వారి గొప్ప భవిష్యత్తు
వీక్షణకు ఈ పథకాలు
ఇలాగే సాగిపోవడానికి
మీరు నిజం ... మీ మాట నిజం
రాబోయే తరాలకు గొప్ప వరం
77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో
ఆంధ్ర రాష్టానికి 6పోర్టులు ఉన్న
మరో నాలుగు పోర్టులు,
10 కొత్త ఫిషింగ్ హార్బర్లు,
5 ఫిష్ లాండింగ్ సెంటర్లు,
మీరు నిజం ... మీ మాట నిజం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కాయల వెంకటరెడ్డి
చైర్మెన్ ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్

21-12Pg3exHMNWJQEo/p:Layout 1 1/1/02 8:03 AM Page 1


సాహితీ వరదేందురులపై నిలిచే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 16 వెల : 6.50

తలావజ్జలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు

సంస్కృతంలో ప్రమాణం చేసిన రాజస్థాన్ ఎమ్మెల్యేలు 5లో

# పేద వర్గాలకు ఉన్నత విద్య




బుధవారం జగనన్న విదేశీ విద్యాదీవెన నమూనా చెక్కు విడుదల చేస్తున్న సిఎం జగన్

## జగనన్న విదేశీ విద్యా దీవెన కింద లబ్ధిదారులకు రూ. 41.60 కోట్లు జమ

## సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 11 మందికి రూ. 100 లక్షలు జమ: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు20 ,ప్రభాతవార్తప్రతినిధి:** పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్ష్మని, ఇందుకోసం ఎన్ని రూ.కోట్లు వ్యయమైనప్పటికి ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా వారిని ముందుకు నడిపిస్తోందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని రావడం ద్వారా పేద వర్గాలకు చెందిన విద్యార్థులను ఉన్నతస్థాయి వ్యక్తులుగా, నాయకులుగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు,సామాన్య,మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రపంచంలోని అ గ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు.జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యాలయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 390 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.41.60కోట్లు జమ చేసారు. అనుసరణగా జగన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహంకింద సివిల్ సర్వీస్ ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95మంది,వారిలో మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షల అందచేసే కార్యక్రమాన్ని బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారం భించారు. అందుబాటులో ఉన్న విద్యార్థులు,సివిల్ సర్వీసెస్ అభ్యర్థులతో కలిసి వారికి అందిస్తున్న మొత్తానికి గాను రూపొందించిన భారీ నమూనా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలో మాట్లాడుతూ


మహ్మద్ షమీ


చిరాగ్ చంద్రశేఖర్ రెడ్డి, రంకిరెడ్డి సాత్విక్




హమ్మద్ హుసాముద్దీన్

## బాక్సర్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు

## సాత్విక్-చిరాగ్ జోడీకి ఖేల్ రత్న

### జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు ఇచ్చే జాతీయ క్రీడా అవార్డులను కేంద్రం ప్రకటించింది. వీటిలో అర్జున, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్ చంద్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు ఉన్నాయి. ఈ మేరకు 2023 సంవత్సరానికి గాను ఈ అవార్డులకు ఎంపికైన వివిధ క్రీడాకారులకు సంబంధించిన జాబితాను బుధవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. క్రీడాకారులకు అందచేసే అత్యున్నత పురస్కారమైన



బుధవారం విజయనగరం జిల్లా పోలపల్లిలో యువగళం ముగింపు సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, హాజరైన జనసందోహం

# టిడిపి, జనసేన పొత్తు చరిత్రాత్మకం

### ఉమ్మడి మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తాం

### రౌడీల రాజ్యంలో నలుగుతున్న ఉత్తరాంధ్ర

### జగన్ విలాసాలకు 500 కోట్ల ఖర్చు

### 'యువగళం' ముగింపు సభలో చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** టిడిపి, జనసేన పొత్తు చారిత్ర్మాకమని , ప్రస్తుతం మన రాష్ట్రానికి ఎంతో అవసరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి లో లక్షలాది మంది జనాలతో యువగళం ముగింపు సభ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు వ్యక్తి గత ప్రయోజనాల కోసంకాదని, అయిదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసమన్నారు. వైఎస్సాఆర్ అబద్ధాలుస్థంబాలపై నిర్మితమైం


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న లోకేష్

## తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడతాం: లోకేష్

# 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'


బుధవారం జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులతో సిఎం జగన్, మంత్రి రోజా

### ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు: సిఎం జగన్

### ముందస్తు ఆరోగ్య రక్షక చర్యల్లో భాగంగా క్రీడలను ప్రమోట్ చేస్తున్నాం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిబిడీకృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్న మెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై క్యాంపు కార్యాలయంలో సిఎం వైయస్ జగన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులతో, ఇతర ప్రముఖులు, అధికారులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మనయువత జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు. మన దేశపు తదుపరి క్రీడా చాంపియన్‌లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం, ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు.'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఇవి ఉంటాయి, యోగా,టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు, 175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312,చివరిగా రాష్ట్ర స్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది.

ఈ కార్యక్రమాన్ని డిసెంబరు 26నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.మనం రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు. మంచి ఆరోగ్యం ఉండాలంటే వ్యాయామం అవసరమన్నారు.ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు. అందుకు ఆటలు సహకరిస్తాయన్నారు.మనం ఈ కార్యక్రమ ద్వారా గ్రామస్థాయిలో వ్యాయమం, క్రీడలను ప్రమోట్ చేయగలమన్నారు, క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు, మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు.

మన క్రీడాకారులు బాడ్మింటిన్, హాకీ, అర్చరీ, క్రికెట్, కబడ్డీ.చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపుఅన్నారు.ఈ క్రీడలకు సంబం




## 23న వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

### విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనం

**తిరుమల, డిసెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్ష మార్గం వైకుంఠద్వారం 23వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. ధనుర్మాసంలో ఎంతో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి (23వతేదీ శనివారం), ద్వాదశి 24వతేదీ ఆదివారం కావడంతో లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేపట్టింది. వైకుంఠద్వారం తెరచి ఉంచే 23వతేదీ నుండి జనవరి 1వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతి లోని 9చోట్ల 90 కౌంటర్లలో

## వ్యవసాయం, అనుబంధ రంగాలలో క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

### - వ్యవసాయ మంత్రి గోవర్ధన్ రెడ్డి

**విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం అనుబంధ రంగాలలో సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడినడ అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గున్వత్తా సంకల్ప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్న్ రెడ్డి మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాలో చేతులు కలపడం ఎంతో సంతోషంగా ఉందని, దీని ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండాయా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ రైతులకు వ్యవసాయ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులతో సహా వ్యవసాయ దాని అనుబంధ రంగాలతో సంబంధమున్న భాగస్వాములందరకూ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక వినూత్నమైన పథకాలను అమలు చేయుట ద్వారా ప్రతి రైతునూ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నవరత్నాలు కార్యక్రమం క్రింద పేదలు ఆపదలోఉన్న వారికి సహాయం చేయడానికి అనేక పథకాలు అమలు చేయుటతో పాటు వ్యవసాయరంగంలో మంచి వ్యవసాయ పద్ధతులు రైతులు అభ్యసించడానికి తద్వారా వారి ఆదాయ స్థాయిలు మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని మంత్రి అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, వైఎస్ఆర్ రైతు భరోసా / పిఎం కిసాన్ పథకం క్రింద కౌలు రైతులతో సహా రైతులందరికీ సంవత్సరానికి రూ.13,500/-లు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఉచిత పంటల భీమా పథకం వడ్డీలేని పంట రుణాలను అందిసునతన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయరంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అనుబంద రంగాలలో సేవా / పంపిణీ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసిన 10,778 రైతుభరోసా కేంద్రాలద్వారా ప్రతి గ్రామం లోనూ రైతులకు ప్రభుత్వపరంగా అన్ని సేవలు అందిస్తున్నామన్నారు.


బుధవారం జాతీయ రహదారిపై రైతులు నిరసన చేస్తున్న దృశ్యం

## రైతుల మహాధర్నా

### మిడుతూరు వద్ద జాతీయ రహదారి దిగ్బంధం

**అనంతపురం, డిసెంబరు 20 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్ద వడుగూరు మండల పరిధిలోని మిడుతూరు వద్ద జాతీయ రహదారిని బుధవారం టిడిపి నేతలు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్చి రైతులకు సాగును ఇచ్చి ఆదుకోవాలని, పంట నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు జాతీయ రహదారిపై నిరసన చేయడంతో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు స్తంభించి పోయాయి. పెద్దవడుగూరు మండలంలో దెబ్బతింటున్న మిర్చి పొలాలకు నీళ్ల ఇవ్వాలని, సాగునీరు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని టిడిపి నేతలు ఆదోళన చేశారు. తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసి అస్మిత్‌రెడ్డి

## అధిష్ఠానం నిర్ణయాలతో వైఎస్సార్సీలో అలుకలు

### పిలుపును ఖాతరు చేయని వసంత కృష్ణ ప్రసాద్

### అభ్యర్థుల మార్పు ప్రచారంతో తీవ్ర అసంతృప్తిలో నందిగామ, జగ్గయ్యపేట కార్యకర్తలు

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సాఆర్ పార్టీ ఎన్నికలకు సన్నద్ధమవుతూ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు పార్టీలో తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి,ఈ క్రమంలోనే మైలవరం శాసనసభ్యుడు,మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కుమారుడు వసంత కృష్ణప్రసాద్‌ను అధిష్టానం ఇప్పటికి మూడు రోజులుగా సిఎంవో కార్యాలయానికి రావాలని కబుర్లు పంపించింది. వసంతను జగ్గయ్యపేట నియోజకవర్గానికి పంపిస్తారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.ఈ క్రమంలో ఆయనను రమ్మని పిలిచినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.కొంత కాలం నుంచి మంత్రి జోగి రమేష్ ఈ నియోజకవర్గంలో తమ బంధు వర్గాన్నించి ఒకరికి పోటీకి నిలుపుతారనే ప్రచారం జరుగుతుంది.దీనికి తగినట్లుగానే జోగి వర్గీయులకు పచ్చగడ్డి వేస్తే మండే పరిస్థితి ఉంది. దాంతో నియోజక వర్గ రాజకీయాలకు దూరంగా వసంత జరిగారు.హైదారాబాద్‌కు వెళ్ళిపోయారు. దాంతో సిఎం జగన్ వసంతనుపిలిపించి నచ్చ చెప్పిన మీదట తిరిగి ఆయన క్రియాశీలక మయ్యారు.నిజానికి మైలవరానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు.ఒక రకంగా టిడిపికి ఇది మంచిపట్టు ఉన్న నియోజక వర్గం. 1999లో వసంత కృష్ణ ప్రసాద్ నందిగామ నియోజకవర్గంలో దేవినేని రమణ మరణానంతర సానుభూతి పవనాలు బలీయంగా వీస్తున్నప్పటికి కాంగ్రెస్ అభ్యర్థిగా దేవినేని ఉమాపై పోటీ చేసి ఒడిపోయారు. అక్కడ నుంచి ఆయన దేవినేని ఉమాపై గెలుపు కోసం అదును చూస్తూ వచ్చారు. ఆ క్రమంలో నందిగామ 2009 నాటికి రిజర్వుడు కావడంతో అసెంబ్లీ రాజకీయాలకు దూరంగా ఉన్నారు.2014 నాటికి కొంత కాలం తరువాత క్రమంలో టిడిపిలో ఉన్నా ఆ పార్టీలో ఇమడలేక పోయారు. దేవినేని ఉమా కారణంగానే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చినట్లు ప్రచారం జరిగింది.

ఈ క్రమంలో వసంత కృష్ణప్రసాద్ మైలవరం నియోజకవర్గంలో తనకు ఉన్న అపార బంధుత్వాలు,ఆయన నాయనమ్మ మైలవరం నియోజక వర్గ పరిధిలోని ఆమె కావడాన్ని కృష్ణప్రసాద్ పరిగణనలోకి తీసుకుని,అక్కడ నుంచి దేవినేని ఉమాపై వైకాంగ్రెస్ తరపున పోటీ చేస్తానని ప్రకటించారు.ఎన్నికలకు మూడేళ్లకు ముందే నందిగామ(అయితవరం)నుంచి వెళ్లి మైలవరంలో మకాం చేసారు. ఉమా,వసంత ఒకే సామాజిక వర్గాని చెందిన వారు కావడంతో ఆ సామాజిక వర్గం ఉమకే అండగా నిలుస్తుందని అందరు భావించారు.

21-12Pg5exHMNWJQEBPRCKLT:Layout 1 1/1/02 6:52 AM Page 1



# ప్రజాస్వామ్యాన్ని బలి చేయొద్దు



## ఎంపీల సస్పెన్షన్‌పై సోనియాగాంధీ

## చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తితే వేటు వేస్తున్నారని అభియోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఊపిరి ఆడకుండా చేస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ విమర్శించారు. మునుపెన్నడూ పార్లమెంట్ నుంచి ఈ స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదనిన అన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్‌ను లేవనెత్తినందుకు వేటు వేశారని దుయ్యబట్టారు. పార్లమెంటులో సభ్యుల సస్పెన్షన్లను ఉద్దేశించి బుధవారం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో సోమవారం రికార్డు స్థాయిలో 78 మంది లోక్‌సభ సభ్యులు సస్పెండ్ కాగా మంగళవారం మరో 49 మందిపై వేటువేసిన విషయం విదితమే. గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సస్పెండయ్యారు. డిసెంబరు 13న పార్లమెంటులో జరిగిన అలజడి సంఘటన క్షమించరానిదని సోనియా గాంధీ అన్నారు. దీన్ని ఎవరూ సమర్థించలేరని తెలిపారు. అయితే దీనిపై స్పందించడానికి ప్రధానమంత్రి మోడీకి నాలుగు రోజుల సమయం పట్టిందని విమర్శించారు. అది కూడా ఇంత గంభీరమైన విషయంపై ఆయన తన అభిప్రాయాలను పార్లమెంటు వెలుపల వ్యక్తం చేశారని తెలిపారు. ఇది సభను అపహాస్యం చేయడమేనని విరుచుకుపడ్డారు. దేశ ప్రజల పట్ల ఆయన నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇది నిదర్శమని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి కొన్ని కీలక బిల్లులకు ఈ పార్లమెంట్ సెషన్‌లో ఆమోదం లభించాయని సోనియా గాంధీ గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశభక్తులను కించపరిచేందుకు కొంత మంది చరిత్రను వక్రీకరించి, చారిత్రక వాస్తవాలను కప్పిపెడుతూ నిరంతర దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి యత్నాల్లో ప్రధానమంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి యత్నాల్లో ప్రధాన మంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి చర్యలకు బెదరబోమని, నిజం చెప్పేందుకు నిరంతర పట్టుదలతో కృషి చేస్తామన్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి నిరాశ కలిగించిందని చెప్పేసి ఊరుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే పార్టీ పేలవ ప్రదర్శనపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఓ దశ సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఓటమికి గత కారణాలేంటో విశ్లేషించారని వెల్లడించారు. తాము అనేక కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకెళ్తామని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బిజెపి భావిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడడానికి కారణమైన బిజెపి ఎంపీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా, దుండగులు లోపలికి ఎలాప్రవేశించగలిగారని నిలదీశారు.



## లాండ్ ఫర్ జాబ్స్ కేసులో

# లాలూ, తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో బీహార్ మాజీ సిఎం, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు, ఆర్జేడీ మంత్రి తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఈ నెల 22న తేజస్విని, 27న లాలూను తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది.

2004 నుంచి 2009 వరకు యూపిఎ ప్రభుత్వంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటిప్రకటనలు, పబ్లిక్‌నోటీసు లేకుండా అనుకూలమైన వారిని రైల్వేలో నియమించారని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్ లోని వివిధ రైల్వే జోన్స్‌లో కొంతమంది పాట్నా నివాసితులకు ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నాయి. క్విడ్ ప్రోకో కింద ఆ అభ్యర్థులు లాలూ కుటుంబానికి చాలా తక్కువ ధరకు భూమిని అమ్మినట్లు అభియోగాలు మోపాయి.

అయితే ఈ ఆరోపణలను లాలూ కుటుంబం ఖండించింది. కాగా, ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ రెండు నెలల కిందట రెండో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే లాలూ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమారుడు తేజస్వి ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. అక్టోబర్‌లో వారికికోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ మంజూరైన రెండు నెలల తర్వాత లాలూ, తేజస్వికి తాజాగా ఇడి సమన్లు జారీ చేసింది.



## పార్లమెంట్‌లో నిరసన ఘటన.. ఉపరాష్ట్రపతికి మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన నిరసన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నికైనా ప్రజా ప్రతినిధుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఇతరుల మర్యాదకు భంగం కలిగించేలా ఉండకూడదని హితవు పలికారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని మోడీ కూడా తనకు ఫోన్ చేశారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. దానిపై మోడీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని ట్విటర్ వేదికగా తెలియచేశారు. 'పార్లమెంట్ ప్రాంగణంలో చోటు చేసుకున్న నిరసన ఘటనపై ప్రధాని మోడీ నాకు ఫోన్ చేశారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎంపీలు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 20యేళ్లుగా తానుకూడా అలాంటి అవమానాలే ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కానీ పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ పదవిలో ఉన్న వారి విషయంలో ఇలా జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ఘటన నా కర్తవ్య నిర్వహణను అడ్డుకోలేదని మోడీకి వెల్లడించాను ఇవన్నీ నా మార్గాన్ని మార్చలేవని, నేను రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాను అని ధన్‌ఖడ్ ట్వీట్‌లో వెల్లడించారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌తో ఉభయసభలు దద్దరిల్లడంతో గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. దీనిపై విపక్షాలు భగ్గుమన్నాయి. సస్పెన్షన్ల అనంతరం విపక్ష సభ్యులు పార్లమెంటు భవన మెట్లపై కూర్చొని నిరన తెలిపారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ నేత కల్యాణ్ బెనర్జీ చేసిన హాస్య ప్రదర్శనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విడియో తీశారు. కొందరు నేతలు స్పీకర్‌ను అనుకరించారు. ఈఘటన తనను బాధకు గురి చేసిందని ధన్‌ఖడ్ తప్పుబట్టారు. మరోపక్క టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీపై కేసు నమోదైంది. న్యాయవాది అభిషేక్ గౌతమ్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు.

# ట్రంప్ పోటీలో లేకపోతే..



## కొలరాడో తీర్పుపై వివేక్

**వాషింగ్టన్, డిసెంబరు 20:** రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా తనపై అనర్హత వేటు వేస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా అధ్యక్షుడు జో బైడెన్ కుట్రేనని మండిపడ్డారు. మరోవైపు ఈ తీర్పుపై రిపబ్లికన్ నేత, అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న వివేక్ రామస్వామి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ట్రంప్ పోటీలో లేకపోతే, తాను కూడా వైదొలుగుతానని ప్రకటించారు. 2021 నాటి యుఎస్ కేపిటల్ భవనంపై దాడిని ట్రంప్ ప్రేరేపించిన కారణంగా కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా ఆ రాష్ట్ర సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం విదితమే. దీనిపై భారత సంతతి నేత వివేక్ రామస్వామి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

'ట్రంప్‌ను పోటీపడేందుకు అనుమతించకపోతే నేను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతా. అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ఇతర రిపబ్లికన్ నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఇదేవిధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నా. లేదంటే ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు మౌనంగా సమర్థించిన వారవుతారు. ఇలాంటి తీర్పుల కారణంగా దేశం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది' అని రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎన్నికల పోటీ చేయకుండా నన్ను నిలువరించేందుకు జో బైడెన్, ఆయన సమూహం చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. అధ్యక్ష ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని తీవ్రస్థాయిలో ఉల్లంఘిస్తున్నారు.

జో బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు. మేం ఘోరంగా ఓడిస్తామని వారికి తెలుసు. అందుకే చట్టసంస్థలను ఆయుధాలుగా చేసుకుని ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు. వచ్చే యేడాది మార్చిలో కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ బ్యాలెట్‌లో ట్రంప్ పోటీచేయకుండా కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టాలని కలలుకంటున్న ట్రంప్‌కు ఈ తీర్పు గట్టి షాకిచ్చింది. అయితే దీనిపై తాము అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు ట్రంప్ అటార్నీ వెల్లడించింది. తీర్పును సవాల్ చేసేందుకు వచ్చే యేడాది జనవరి 4వ తేదీ వరకు ట్రంప్‌కు అవకాశం ఉంది.

# యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేం: జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 20:** రష్యాతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధం కోసం ఐదు లక్షల మంది ఉక్రెయిన్ పౌరులను సైన్యంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిపారు. దీనికి ప్రజా మద్దతు ఉండదని సైన్యంతో చెప్పినట్లు వెల్లడించారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై రెండేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఆయన విదేశీ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'రష్యాతో యుద్ధం వచ్చే యేడాది ముగుస్తుందా? అన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. ఉక్రెయిన్ ప్రజలు, సైనిక కమాండర్లు, మాకు మద్దతు తెలుపుతున్న పశ్చిమ దేశాల మిత్రులకు కూడా తెలియదు.

అయితే యుద్ధంలో మా లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు వేయబోం' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయంపై స్పందిస్తూ, వాషింగ్టన్‌పై పూర్తి విశ్వాసం ఉందని, తమకు ద్రోహం చేయదని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. వచ్చే యేడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయంపై డెమోక్రటిక్, రిపబ్లికన్ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉక్రెయిన్‌పై ప్రతికూల ప్రభావం చూపుతాయని జెలెన్‌స్కీ అన్నారు. కొద్ది రోజుల క్రితం మాస్కో వేదికగా నిర్వహించిన వార్షిక మీడియా సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక విషయాన్ని వెల్లడించారు. రష్యాకు చెందిన దాదాపు 6.17 లక్షల మంది సైనికులు ప్రస్తుతం యుద్ధభూమిలో ఉన్నారన్నారు. వారిలో దాదాపు 2.24 లక్షల మందిని సుశిక్షిత సైనిన బలగాలతో కలిసి పోరాడేందుకు వీలుగా సమీకరించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రకటన చర్చనీయాంశమైంది.

## ఇటలీ ఆలోచనా ధోరణి భారత్ చట్టాలను అర్ధం చేసుకోలేదు

### కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** వలస పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో తీసుకువచ్చిన మూడు బిల్లులు మానవ కోణంలో నేర న్యాయవ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకువస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. పెనాల్టీల విధింపుతో సరిపెట్టకుండా నూతన బిల్లులతో న్యాయం జరుగుతుందని చెప్పారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చకు హోం మంత్రి బదులిస్తూ ఈ మూడు ప్రతిపాదిత చట్టాలు ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనాన్ని కలిగి ఉన్నాయని, దేశద్రోహాన్ని నేరంగా పరిగణిస్తూ రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలు పేరుతో కొత్త సెక్షన్‌ను ప్రవేశపెడుతున్నాయని షా చెప్పారు. ఈ మూడు బిల్లుల ముసాయిదాపై సమగ్రంగా చర్చించిన అనంతరమే సభ అనుమతి కోసం ప్రవేశపెట్టామని అమిత్ షా పేర్కొన్నారు. ప్రస్తుత నేర చట్టాలు ఐపిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ న్యాయం అందించేందుకు బదులు శిక్షించే ఉద్దేశంతో వలసవాద ధోరణికి అద్దం పడతాయని, ఈ మూడు ప్రతిపాదిత బిల్లులతో భారత ఆలోచనా ధోరణికి అద్దం పట్టేలా న్యాయ వ్యవస్థను నెలకొల్పేలా రూపొందాయని చెప్పారు. ఈ మూడు ప్రతిపాదిత నేర చట్టాలు ప్రజలను వలసవాద ఆలోచన, దాని సంకేతాల నుంచి బయటపడేస్తాయని హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు.

# విపాసనకు కేజ్రీవాల్

## నేటి ఇడి విచారణకు ఆప్ అధినేత డుమ్మా?

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి గురువారం జరిగే ఇడి విచారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజర్ అవుతున్నట్లు సమాచారం. చలి కాలంలో కొన్నేళ్లగా పది రోజుల పాటు విపాసన అనే ధ్యాన శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నా రు. ఈ ఏడాది కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్ బుధవారం నాడు ఢిల్లీలోని తన నివాసం నుంచి బయలుదేరారు. గతంలో ఆయన విపాసన కోసం బెంగళూరు, జైపూర్ నగరాలలో జరిగిన విపాసన శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాగా ఈ ఏడాది ఆయన ఎక్కడ వెళుతున్నారనేది ఆప్ నేతలు కూడా వెల్లడించలేదు. కే జ్రీవాల్ విపాసన కార్యక్రమానికి వెళ్లిన విషయాన్ని మాత్రమే ఆప్ నేతలు ధృవీకరించారు. అంతకు మించి తమకు ఎలాంటి సమాచారం లేదని వారు తెలిపారు. విపాస˘న శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగనుందని వారు చెప్పారు.

**ఇడి ఎలా స్పందిస్తుందో?**

కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇడి విచారణకు కేజ్రీవాల్ ఇదివరకు ఒకసారి డుమ్మా కొట్టడం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి ఆదేశించగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాను హాజరు కాలేనని ఆయన తెలపడంతో అందుకు ఇడి అంగీకరించి తదుపరి విచారణకు ఈ నెల 21వ తేదీగా ప్రకటించి ఆ రోజున తప్పకుండా రావాలని కోరింది. అయితే ఈడీ విచారణకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఆయన విపాసన శిక్షణా కార్యక్రమానికి బయలు దేరారు. కాగా ఇదే కేసులో సిబిఐ ఒకసారి కేజ్రీవాల్‌ను విచారించడం విదితమే. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటల పాటు సిబిఐ విచారించింది. ఇడివిచారణకు ఆయన గురువారంరాకుంటే ఆ విభాగం అధికారులు ఎలాస్పందిస్తారో? చూడాల్సి వుంది. మరో వైపు ఇడిపై ఆప్ నేతలు ధ్వజమెత్తారు. తమ నేత కేజ్రీవాల్ అస్తమా వ్యాధితో బాధపడుతున్నందున ప్రతీ ఏడాది చలికాలంలో పదిరోజుల పాటు విపాసన శిక్షణా కార్యక్రమానికివెళుతుంటారని, ఇది ముందుగానే ఖరారైన కార్యక్రమంగా వారు వివరించారు. విపాసనసమయంలోనే అధికారులు విచారణకు పిలవడం కక్షపూరితమైనదిగావారు అభివర్ణించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023

Tender Notice No: : 78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023
Number of works -13,Value of works Rs. 1310.73 Lakhs
Tender Opening Dt. 20.12.2023, Closing Date 30.12.2023
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187897572

Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E- VIII:@ www.apeprocurement.gov.in website.

JTO EE-VIII S.E (Works-IV)

## మార్నింగ్ టీ ఆలస్యమైందని భార్య తల నరికిన భర్త!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** సరైన టైంకు మార్నింగ్ టీ తీసుకు రాలేదని భార్య తల నరికేశాడు భర్త. టీ తయారీ ఆలస్యం అవుతుందని భార్య చెప్పడంతో.. మెడభాగంపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్ చేశాడు. ఢిల్లీసమీపంలో ఉన్న ఘజియా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 50 ఏళ్ల సుందరి అనే మహిళను చంపిన కేసులో ధర్మవీర్‌ను అరెస్టు చేశారు. టీ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత ధర్మవీర్ తనభార్యను చంపేసినట్లు పోలీసులు తెలిపారు. మరో రూమ్‌లో తమ నలుగురు పిల్లలు నిద్రిస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. అరుపులు వినబడడంతో సమీపంలో ఉన్నవారు ఇంటికి వచ్చారు. అప్పటికే సుందరి రక్తపు మడుగులో ఉంది. పోస్టుమార్టమ్ కోసం ఆమె శరీరాన్ని పంపారు. టీ తయారీ విషయంలో గొడవ ప్రారంభం కాగానే వెనుక నుంచి సుందరి మెడపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్‌చేశాడు. అటాక్ జరిగిన క్షణాల్లోనే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ఏసీపీ ప్రకాశ్ రాయ్ తెలిపారు.

# సంస్కృతంలో ఎమ్మెల్యేల ప్రమాణం

## రాజస్థాన్ అసెంబ్లీలో అనూహ్య ఘటన



**జైపూర్, డిసెంబర్ 20:** రాజస్థాన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మందది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయాంశంగా మారింది. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాష్ చంద్రమీనా, గర్గ్వి, గోపాల్ శర్మ, ఛగన్ సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు.

రాజస్థాన్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మంది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయంశంగా మారింది. వాటిలో ఒకటి దివానా నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూనస్‌ఖాన్. సభలో యూనస్‌ఖాన్ సంస్కృతంలో ప్రమాణం చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అతనితో పాటు అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు సంస్కృతంలో ప్రమాణం చేయడం విశేషం. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాస్ చంద్ర మీనా, గర్గ్వి, గోపాల్ శర్మ, ఛగన్‌సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు. యూనస్‌ఖాన్ మూడోసారి దివానా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దివానా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రెండో అభ్యర్థి యూనస్ ఖాన్.

అంతకుముందు 1993లో దివానా స్థానం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. దివానా నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచి యూనస్‌ఖాన్ అసెంబ్లీకి చేరుకున్నారు. 2003లో యూనస్‌ఖాన్ ఇక్కడ నుండి మొదటిసారి భారతీయ జనతా పార్టీ టిక్కెట్‌పై గెలిచారు. దివానా స్థానం నుండి గెలిచిన మొదటి ముస్లిం అభ్యర్థి అయ్యాడు. ఆ తర్వాత 2013లో కూడా యూనస్‌ఖాన్ ఇక్కడి నుంచి గెలుపొందారు.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో బిజెపి యూనస్ ఖాన్‌ను పార్టీ అభ్యర్థిగా చేసింది. అయితే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థిని మారుస్తూ మరొకరికి అవకాశం కల్పించింది బిజెపి. అయితే బిజెపి రెబెల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన యూనస్‌ఖాన్, స్వతంత్ర ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీ సాధించి, అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇక రాజస్థాన్ 16వ అసెంబ్లీ తొలి సెషన్ నేటి నుంచి అంటే డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 21 వరకు జరగనుంది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సెషన్‌లో డిసెంబర్ 20న ప్రొటెం స్పీకర్ కాళీచరణ్ సరాఫ్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. రెండో రోజు డిసెంబర్ 21న మిగిలిన ఎమ్మెల్యేల ప్రమాన స్వీకారం, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. రాజస్థాన్‌లోని ఈ అసెంబ్లీలో కూడా అనేక కొత్త మార్పులు కనిపించనున్నాయి.

Pharmaceuticals & Medical Devices Bureau of India (PMBI)
(Under Department of Pharmaceuticals, Govt. of India)
E-1, 8th Floor, Videocon Tower, Jhandewalan Extn., New Delhi-110055
Telephone: 011-49431800 | Website: janaushadhi.gov.in

విక్రయాలు మరియు మార్కెటింగ్‌కు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు
ప్రకటన నం.09/2023

భారత ప్రభుత్వ రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వశాఖ, ఔషధ విభాగం యొక్క ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజనను అమలు చేసే ఏజెన్సీగా ఫార్మాస్యూటికల్స్ మరియు మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (PMBI) విధులు నిర్వర్తిస్తోంది. ఆ పథకం యొక్క లక్ష్యం అందరికీ నాణ్యమైన జనరిక్ మందులను కొనుటకు వీలైన ధరలకు అందుబాటులో ఉండేటట్టు చేయడం. (PMBI) తన ఆపరేషన్‌లను విస్తరిస్తోంది మరియు సేల్స్ & మార్కెటింగ్ విభాగంలో తక్షణ ఆవశ్యకత దృష్ట్యా అటువంటి స్థానాలకు ఈ క్రింది విధంగా వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి.

| ఉద్యోగాల పేరు | మొత్తం ఉద్యోగాలు | పోస్టింగ్ యొక్క ప్రదేశాలు | ఇంటర్వ్యూల తేదీ మరియు సమయం | స్థలం (వాక్-ఇన్-ఇంటర్వ్యూల ప్రదేశం/చిరునామా) |
|---|---|---|---|---|
| అసిస్టెంట్ మేనేజర్/ సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ (సేల్స్ & మార్కెటింగ్) | 04 | కర్నాటక, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, కేరళ | 29.12.2023 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మహావీర్ డ్రగ్స్ ప్లస్, #45, బేస్‌మెంట్, గ్రౌండ్ 1వ, 2వ, 3వ అంతస్తు, బిల్డింగ్ నం.3, నన్‌జాంబా అగ్రహార, 5వ మెయిన్‌రోడ్, ఛామ్‌రాజ్‌పేట, బెంగళూరు రూరల్ కర్నాటక-560018 |
| | | | 05.01.2024 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మణి ఫార్మాస్యూటికల్స్, ప్లాట్ నం.2B/443, సెక్టార్-8, డా. టోన్ని రోడ్, CDA, కటక్, ఒడిషా-753014 |

అర్హులైన అభ్యర్థులు వాక్-ఇన్-ఇంటర్వ్యూలకు పైన పేర్కొన్న తేదీలలో పేర్కొన్న స్థలాలలో హాజరు కావచ్చును. దరఖాస్తు ఫారం, జీతం వివరాలు మరియు సవివర నియమాలు & నిబంధనలకు మా వెబ్‌సైట్: janaushadhi.gov.in వద్ద దర్శించండి.

CEO, PMBI


జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
రాష్ట్ర ప్రజలకు స్వర్ణ పరిపాలన అందిస్తూ... బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి,
నిరంతర శ్రామికులు, పేదల కష్టాలను చూసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని
ఉద్దేశ్యంతో అడుగులు వేస్తున్న ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
దామా సుబ్బారావు
వైస్ ప్రెసిడెంట్,
విశాఖ సిటీ వైఎస్ఆర్‌సీపీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ

- విశాఖపట్నం, ప్రభాతవార్త



## పేద ప్రజలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

- ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు ఆధ్వర్యంలో

విశాఖపట్నం, డిసెంబర్20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 26వ వార్డు అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు ఇండియన్ జిమ్ వద్ద సీనియర్ నాయకులు కొణతాల రేవాతిరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పేద ప్రజలకు దుప్పట్లు, పండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కేక్ కటింగ్ చేశారు.



# ఇక యుద్ధమే..

- టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం - యువతకు టీడీపీ, జనసేన అండగా ఉంటాయి
- టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో త్వరలో ప్రకటిస్తాం
- నవయువగళం ముగింపు సభలో చంద్రబాబు
- హాజరైన నారా లోకేష్, పవన్‌కల్యాణ్- జనసంద్రంగా మారిన పోలిపల్లి
- రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల్లో అభిమానులు రాక







15లో







# జగన్ పాలనకు వ్యతిరేకంగా వేటగాడు ఆడియో సీడీ

## - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఘాటు వ్యాఖ్యలు

విశాఖసిటీ,డిసెంబర్ 20, ప్రభాతవార్త



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరి అతిని పార్టీ సభ్యులకే నచ్చడం లేదని బి.వి.రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికార పార్టీ నుంచి అప్పుడే వలసలు అయ్యాయని అతి త్వరలోనే వైసీపీ మొత్తం ఖాళీ అవ్వడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ విషయాన్ని స్వయంగా వైసీపీ నాయకులే తనకు తెలియజేశారన్నారు. ఆంధ్రాప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతిని కాదని మూడు రాజధానులు అంటూ రసవత్తర రాజకీయానికి తెరతీసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు ఎన్నికలలో ఎక్కడ ఓటమి పాలవుతానోనని బెంగ పట్టుకుందన్నారు. చివరికి మూడు రాజధానులు అంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పరిస్థితిని వచ్చిందన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇదిగో విశాఖపట్నం వస్తున్న అదిగో విశాఖపట్నం వస్తున్న అంటూ వైఎస్ జగన్‌కాలక్షేపం చేస్తున్నారన్నారు. విశాఖ వాసులకు తన ముఖం చూపించలేక జన్మదిన రోజున విశాఖ నగరానికి కాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి వెళ్లి అక్కడ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా వైఎస్ జగన్‌కోనసాగించిన దుష్ట పాలనకు వ్యతిరేకంగానే తాను వేటగాడు పేరిట ఆడియోను జగన్ జన్మదిన పుట్టినరోజు న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

# అమెజాన్ డాట్ ఇన్ వారి క్రిస్మస్టోర్తో బహుమతులు

ఆరిలోవ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

క్రిస్మస్‌కు బోట్ సహాయం ద్వారా అమెజాన్ డాట్ ఇన్ ప్రత్యేకంగా కూర్చిన క్రిస్మస్ స్టోర్‌తో ప్రేమించినవారికి బహుమతులు ఇచ్చే ఆనందాన్ని అనుభవించ్చని మీడియా ప్రతినిధులు తెలిపారు. స్టోర్ 25 డిసెంబర్ వరకు అందుబాటులో ఉంటుందని ఫెరేరో, శమ్సంగ్, కంఫీహోమ్, ప్యూర్సేక్, వ్యాస్యూసేన్, వన్ ప్లస్, లాక్మే, కెంట్, వీరోమోడా, వంటి ఎన్నో ప్రముఖ బ్రాండ్లపై విస్తృతశ్రేణి ఉత్పత్తులుపై డిస్కౌంట్ల ఆఫర్లు పొందవచ్చని అమెజాన్ డాట్ ఇన్ పై క్రిస్మస్ స్టోర్ పండగ ఆనందాన్ని వ్యాప్తచేస్తుండటంతో ఇంటి నుండి సౌకర్యవంతంగా బహుమతులు అందజేసే స్పూర్తిని అన్వేషించండన్నారు. పరిపూర్ణమైన బహుమతిని కోరుకునేవారు. తమ కుటుంబసభ్యులకు ఖచ్చితంగా వారు కోరుకునే బహుమతిని ఇవ్వాలని కోరుకునేవారికి అమేజాన్ పరిష్కారం అందిస్తుందని తమ కోసం ఉత్తమ మైహుమతిని వారు ఎంచుకోవడానికి అవకాశం ఇస్తుందని తమ ప్రియతములకు గుర్తిండిపోయే, సరసమైన ధరలకు లభించే హాలిడే ప్రత్యేకం కలిగిస్తుందన్నారు.

# ప్రజలు విధిగా మాస్క్‌లు ధరించాలి

## - వైద్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు

జ్ఞానాపురం , డిసెంబరు 20, ప్రభాతవార్త

మహానగరంలో జే ఎస్-1 కోవిడ్ వేరియంట్‌పై జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా ప్రజలు తప్పనిసరిగా మాస్కులు వినియోగించాలని వైద్యశాఖ కోరుతోంది. కేరళలో ఇప్పటికే ఈ వేరియంట్‌తో కోవిడ్ రోగులు పెరుగుతున్న అంశాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించి రాష్ట్రాలను అప్రమత్తం చేస్తోంది. దీనిలో భాగంగా విశాఖ మహానగరంలో జిల్లా వైద్యశాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రకటనలు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వ కోవిడ్-19 నిబంధనలు విశాఖలో అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్యశాఖాదికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు తెలిపారు. జిల్లాలోని పిహెచ్‌సిలకు కోవిడ్ కిట్లు అందజేసినట్టు ఆయన తెలిపారు. ఎక్కడైనా కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్‌టిపిసిఆర్ పరీక్షలతో కోవిడ్ నిర్ధారణ జరిగితే నమోదైన వైరస్ వేరియంట్ ఏ తరగతికి చెందినదో తెలుసుకునేందుకు సేపిండ్స్‌ను పూణేలోని వైరాలజీ కేంద్రానికి పంపనున్నట్టు ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో కోవిడ్ లక్షణాలు కనిపిస్తే ఆయా రోగులను కెజిహెచ్ ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందించనున్నట్టు జిల్లా ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు.

# రాజవొమ్మంగిలో అంగన్వాడీల వంటావార్పు



రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త

అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయిలో చేపట్టిన నిరవదిక సమ్మె నిరసన దీక్షలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో బుధవారంఅంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్ల యూనియన్ అద్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని చేసారు. 21 తేదీ గురువారం నుండి రిలే నిరాహారదీక్షలను ప్రారంబిస్తామని వెంకటలక్ష్మి అన్నారు.కార్యక్రమంలో చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, రమణి, సుందరమ్మ, చిన్నతల్లి, రాధ, సత్యవతి, చిన్నమ్ములు, లక్ష్మి, మంగ, 156 మంది వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ఇద్దరు అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్ పత్రాలు

రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో ఉర్లాకులపాడు కేంద్రంలో హెల్పరుకి పద్మావతికి వర్కరుగా,జెడ్డంగి అంగన్‌వాడీ కేంద్రం .4 లో పనిచేస్తున్న బొంకు కనకరత్నంకు అంగన్‌వాడీ కేంద్రం.1 లో వర్కరుగా ప్రమోషన్ పొందారు. వీరిద్దరికీ ఎల్లవరంలో బుధవారం ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ ప్రమోషన్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సిడిపిఓ యల్.దేవమణి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, తొంటా ఆదిరాజు, ఆగూరి సుబ్బలక్ష్మి, నవిరాల చంద్రుడు వైసిపి నేతలు అంకం రవికుమార్, ముంగారి పొన్నాలు, తదితరులు పాల్గొన్నారు.

# గణబాబు ఆధ్వర్యంలో యువగళానికి....



గోపాలపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:

విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆధ్వర్యంలో బుధవారం విజయనగరం జిల్లాలో నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమానికి భారీగా టిడిపి శ్రేణులు తరలివెళ్ళాయి. సుమారు 600 ఆటోలు, 200 కార్లలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన శ్రేణులతో గోపాలపట్నం పరిసర ప్రాంతాలు పచ్చదనంతో నిండుకున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో భారీగా తరలివచ్చిన శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ బయలుదేరారు. గణబాబు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

# బిజెపి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కొయ్యూరు, డిసెంబర్20, ప్రభాతవార్త



మండలంలో బిజెపి నేతలు బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించి, కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాజేంద్రపాలెం, రేవళ్లల్లో నిర్వహించిన ఈ యాత్రలో బిజెపి గిరిజనమోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు, బిజెపి మహిళా నేత కురుసా పార్వతమ్మ పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలతోపాటు గిరిజన ప్రాంతంలో నిర్మిస్తున్న జాతీయ రహదారులు, మెడికల్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు వంటి వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు ఎం.అప్పలరాజు, గిరిజనమోర్చా అధ్యక్షులు అరిమెలరాజు, కొర్రునూకరాజు, కొర్రాత్రినాథ్, గాలిదేముడు, ఒకదండ శరభయ్య, పాపాయమ్మ, పాటిదేముడు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపులు

రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త

మండల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులను సంబందిత సచివాలయాలల్లో చెల్లించి రశీదులను పొందాలని రాజవొమ్మంగి ఎపిఇపి డిసియల్ సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలిపారు. ఇదే కాకుండా రాజవొమ్మంగి, జెడ్డంగిలో కూడా విద్యుత్ సిబ్బందికి చెల్లించే పద్ధతిని కొనసాగుతుందన్నారు. విద్యుత్ బిల్లులను చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరుచున్నారు.

# జయహో జగన్ అంటూ హోరెత్తిన విద్యార్థి లోకం


విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జోనల్ ఇంచార్జి రెల్ల జానకి రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల నిషేక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పించారు. వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ , సంఘం నాయకులు, జగన్ మాధవ్‌రెడ్డి, రాజ్‌కుమార్, భరత్, కౌశిక్, ధీరజ్, నాని, నవీన్ దాస్ స్వామినాయక్, శ్రీరామ్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# మళ్లీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి

## - దేశ వ్యాప్తంగా కొత్తగా 142 కేసులు నమోదు



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మళ్ళీ దేశంలో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి వేగంగా విస్తరిస్తున్న కొత్త వేరియంట్ జెన్-1తో కొత్తగా 142 కరోనా కేసులు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, కేరళలో ఐదుగురు మృతి చెందడంతో రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్ర ప్రభుత్వం అర్టీపీసీఆర్ టెస్టులు పెంచాలని ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశం జారీ చేశారు. కాసేపట్లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అధ్యక్షత హైలెవెల్ మీటింగ్ ఉన్నట్లు తెలిపారు. మహమ్మారి కట్టడికి తీసుకొవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

# గీతంలో అణుశక్తి విభాగం 67వ వార్షిక సమావేశాలు

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



భారత అణుశక్తి విభాగానికి అనుబంధంగా గల బోర్డు ఆఫ్ రీసెర్చి ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ ఆధ్వర్యంలో సాలిడ్ సేటట్ ఫిజిక్స్ పై 67వ వార్షిక సమావేశాలు బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వందలాది మంది అణుశాస్త్ర పరిశోధకుల సమక్షంలో ప్రారంభం విశాఖలో బార్క్ నెలకొల్పుతున్న అణుపరిశోధన కేంద్ర దేశంలోనే అతి పెద్దది అని కేంద్రం ద్వారా క్వాంటం ఫొటేనిక్స్ వంటి అంశాలపై అధ్యాయనాలు జరపనున్నామని తెలిపారు. విశాఖలోని పరిశోధన సంస్థలకు గీతం వంటి విద్యాలయాలకు మేధోసహకారాన్ని అందిస్తూ నెలకొల్పిన అట్మాస్ఫియిరిక్ టెలిస్కోప్ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. బార్క్ ఆస్ట్రో ఫిజికల్ సైన్సెస్ విభాగం లడాఖ్లఓ నెలకొల్పిన అట్మాస్ఫియిరిక్ టెలిస్కోప్ ద్వారా జరుగుతున్న పరిశోధనలను ఆయన వివరించారు గీతం వైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం ప్రసంగిస్తూ భౌతిక రసాయన, జీవశాస్త్రాల మద్య అంతర్ విభాగ పరిశోధనలు చేపట్టాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బెంగుళూరు ప్రాంగణంలో సైన్స్ నెలకొల్పుతున్నామని అలాగే హైదారాబాద్ ప్రాంగణంలో ఔషధ పరిశోధన కేంద్ర ఏర్పాటు కానున్నదని తెలిపారు. గీతం విశాఖ ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రం బార్క్, మెడ్‌టెక్ జోన్ వంటి సంస్థలతో కలిసి ముందుకు నడవడానికి సిద్ధంగా ఉందన్నారు. భౌతిక శాస్త్ర కోణం నుంచి జీవ శాస్త్రాలను పరిశోధించాలని నూతన ఆవిష్కరణలను వెలుగులోకి తేవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్ ్స డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలు ద్వారా నూతన విజా ్నన శాస్త్రాలు ఆవిర్భవిస్తున్నాయన్నారు. సాలిడ సేట్ ఫిజిక్స్ ద్వారా భౌతిక శాస్త్రంలో నూతన విభాగాలను వివరించారు. సదస్సు కన్వీనర్‌లు డాక్టర ఎల్ ఎం పంత్ డాక్టర్ జి రవికుమార్ తదితరులు ప్రసంగించారు. సదస్సు కార్యదర్శి డాక్టర్ మోహిత్ త్యాగి గీతం స్కూల్ ఆఫ్ సైన్ ్స భౌతిక శాస్త్ర విభాగం అధిపతి చైతన్యవర్మ సదస్సులో చర్చించే అంశాలను వివరించారు.

# వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు నేతృత్వంలో బుధవారం వైసీపీ మహిళా విభాగం 24వ వార్డు కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు నిర్వహిసు ్తన్న మ్యూజికల్ చైర్ కబ్బాడి పోటీలు, నిర్వహించారు. ఈపోటీలకు సంబందించిన టాస్ ను వేసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ప్రారంభించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఆయన జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ నిర్వహిస్తున్నమని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మహిళలకు క్రీడల లను ప్రోత్సహించే విధంగా వాటితో పలు క్రీడలు నిర్వహిస్తున్నమన్నారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు సారిపల్లి గోవింద్, ఉషశ్రీ, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ వావిలపల్లి ప్రసాద్, రేయ్యి వెంకట్ రమణ బర్కత్ ఆలీ, కెవియన్ శశికళ, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి వార్డు ఇంచార్జి పీలా వెంకట్ లక్ష్మి, నీలిరవి, సీనియర్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భిక్షమెత్తుకుంటూ అంగన్‌వాడీల నిరసన



కొయ్యూరు, డిసెంబర్20, ప్రభాతవార్త

తమకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ, జీతాలు పెంచాలంటూ గతకొన్నిరోజులుగా వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు చేపడుతున్న అంగనవాడికార్యకర్తలు ఇందులో భాగంగా బుధవారం మండలకేంద్రంలో బిక్షమెత్తుకుంటూ నిరశన వ్యక్తంచేసారు. సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడి వర్కర్లు, హెల్పర్ల యూనియన్‌నేతలు ముత్యాలమ్మ, అచ్చియమ్మ, జిపిరమ్యలత, రాజేశ్వరి, డివిరమణమ్మ తదితరుల నేతృత్వంలో మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలోని దుకాణాలు, వచ్చిపోయే వాహనాలవద్దకు వెళ్లి బిక్షాటన చేసారు. ప్రభుత్వం తమకు జీతాలు పెంచకపోవడంతో తక్కువ వేతనాలతో తమ కుటుంబాల పరిస్తితి బిక్షాటన ఎత్తుకునేలా తయారైందంటూ వర్కర్లు,హెల్పర్లు ఆవేదన వ్యక్తంచేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ కోరారు.

# 'అల్లూరి' జిల్లాలో విలీనం చేయండి..!

## నాతవరంలోని 19 గిరిజన గ్రామాల గిరిజనుల వినతి

కొయ్యూరు, డిసెంబర్20, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, నాతవరం మండలంలో గల సరుగుడు, సుందరకోట, కెవిశరభవరం పంచాయితీలకు చెందిన 19గిరిజన గ్రామాలను అల్లూరిసీతారామరాజు జిల్లా, కొయ్యూరుమండలంలో విలీనం చేయాలని ఈ గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. ఈనెల21న చింతపల్లి విచ్చేస్తున్న సిఎంజగన్ దృష్టికి తమసమస్యను తీసుకువెళ్లాలని కోరుతూ బుధవారం చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మకు లిఖితపూర్వకంగా విన్నవించారు. గిరిజనులమైన తాము మైదాన ప్రాంతంలో ఉండటంతో గిరిజనులకు వచ్చే రాయితీలు, వివిధ పథకాలను కోల్పోతున్నామని, తద్వారా తామంతా అభివృద్ధికి నోచుకోక అనాగరికంగా గడుపుతున్నామని, తమగోడును ఇప్పటికైనా పట్టించుకోవాలని ఈ గ్రామాల గిరిజనప్రజాప్రతినిధులు బండి గంగరాజు, బండిసత్యనారాయణ వేడుకుంటున్నారు.

# సిఎస్ఆర్ స్పాన్సర్‌షిప్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

9నుంచి 12 తరగతుల్లోని 50 వేల కంటే ఎక్కువ మంది భారతీయ పాఠశాల విద్యార్థులు సామాజిక చలనశీలత, కెరీర్‌పురోగతిని ప్రోత్సహించడానికి పాఠశాలల ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ నుంచి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో కలిసిపోతుంది. సానుకూల మనస్తత్వశాస్త్రం , కోచింగ్‌తో కూడిన మాడ్యూల్‌లు తమను తాము అర్థం చేసుకోవడంలో సమాయపడతాయి వారికి ఆసక్తిని కలిగించే కెరీర్ మార్గాలను వారి కమ్యూనిటీలకు ఉపయోగపడతాయి. గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ అందించే కార్యక్రమానికి మద్దతుగా విశ్వవిద్యాలయం ఏపీ ప్రభుత్వం స్కూల్ ఎడు ్యకేషన్ విభాగం జోన్ 7లోని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ లు రోటరీ ఇండియా లిటరసీ మిషన్ సమగ్ర శిక్ష, ఏపీతో భాగస్వామ్యం కలిగి ఉంది.యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ మాట్లాడుతూ భారతదేశంలో వినూత్న విద్యా పరిష్కారాలకు విశ్వవిద్యాలయం కొనసాగుతున్న నిబద్ధత పట్ల తాను గర్విస్తున్నానన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ ఉచిత గ్యాస్ పంపణీ

రంపచోడవరం,డిసెంబర్20, ప్రభాతవార్త:

ఏజెన్సీలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎంఎల్‌సి అనంత సత్య ఉదయ్ భాస్కర్, రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యలయ ఆవరణలో నిరుపేద కుటుంబాలకు హెచ్.పి, ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి అనంతబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెల 31 లోగా స్థానిక జిసిసి కార్యలయంలో రిజిష్టర్ చేసుకుంటే ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లడుతూ ఏజెన్సీలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి అర్హులైన మహిళలకు గ్యాస్‌తో వంట చేసుకునే విధంగా ఐదువేల రూపాయలు ఖరీదు చేసే గ్యాస్ కనెక్షన్లు 70 మంది అర్హులైన నిరుపేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగిందని ఆమె తెలిపారు.అదే విధంగా ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి అర్హులైన ఒక్కరికి ఉచిత గ్యాస్ అందించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ది చెందే విధంగా కృషి చేయడం జరుగుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగాబొజ్జయ్య, జీసిసి.డియం పార్వతీశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రసందర్శన

రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల ఏడు మండలాలకు చెందిన మహిళా సమైఖ్య లీడర్లు, రైతులకు ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రసందర్శన బుధవారం సెర్ప్, కృషి విజ్ఞాన కేంద్రం (రంపచోడవరం) సంయుక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. రంపచోడవరం వెలుగు ఏపిడి శ్రీనివాసరావు ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రతీ మండలంలో ఒక మోడల్ క్షేత్రాన్ని వ్యవసాయక్షేత్రానికి మహిళా సమైఖ్య లీడర్లు, రైతులకు తీసుకుని వెళ్ళి ఏపంటను ఎప్పుడు ఎలా వేయడం వలన ఆర్థికాభివృద్ధి పొందవచ్చునని కె.వికె.శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన పల్లి రామస్వామి పొలంలో జరిగిన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో పంట అదిక దిగుబడికి, చీడిపీడలు నివారణకు వినియోగించే బ్రహ్మాస్త్రం, పంచగవ్య, ద్రవజీవామృతం వంటి ద్రావణాలను ప్రకృతి వ్యవసాయ డియల్ ఎంపిడువ్వాడ శ్రీనివాస్ ప్రయోత్మాకంగా చేసి చూపారు. రైతులు ఏడాదిలో రెండు పంటలకు అలవాటు పడి ఏడాదిలో మిగతా రోజులు ఖాళీ లేకుండా తక్కువ భూమి విస్తీర్ణంలో నువ్వులు, బొబ్బర్లు, ఆముదం, కూరగాయలు సాగు ఎలా చేయవచ్చునో ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా.పి.లలితా కామేశ్వరి వివరించారు. ఉద్యావన పంటల జాగ్రత్తలుపై డా.క్రాంతికుమార్ వివరించారు. ఏడాది పొడవునా అన్ని కాలాల్లో పంటలు వేయడం వలన రైతులకు ఎనీటైమ్ మనీ (ఏటియం)పై డా.క్రాంతికుమార్ అవగాహన కల్పించారు. రసాయిన ఎరువులు అధికంగా వాడటం వలన భూసారం తుగ్గుతుందన్నారు. అదే పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులుల్లో చేయడం వలన పంట దిగుబడి, భవిష్యత్తు తరాలకు కూడా భూమి సాగుకు దోహదపడుతుందని డా.క్రాంతికుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, డిపియం అపర్ణ, డియల్‌యంపి డా.శ్రీనివాస్,శాస్త్రవేత్తలు డా.లలితా కామేశ్వరి, డా.క్రాంతికుమార్, ఏడు మండలాలకు చెందిన 23 మంది మహిళా సమైఖ్యల లీడర్లు, వెలుగు హెచ్‌డి సిసిలు మోహనలక్ష్మి, పూజారి వెంకటలక్ష్మి, నిర్మల ఏడు మండలాలకు చెందినవారు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ అభివృద్ధికి సహకరించాలి



గోపాలపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో వున్న ఓపెన్ జిమ్ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌కు బుధవారం వీరాంజనేయ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేసారు. తామంతా గత కొన్నేళ్ళుగా సదరు క్రీడా మైదానంలో వ్యాయామం చేస్తున్నామని, అయితే ఇటీవల ఓపెన్ జిమ్‌లోని పరికరాలు కొన్ని దెబ్బతిన్నాయని, అలాగే వినిగించేవారు అధికంగా వుండడం వల్ల ఉన్న పరికరాలు సరిపోని పరిస్థితి వుందని వారు తెలిపారు. పాడయిన వాటి స్థానంలో కొత్తవాటిని, నూతనంగా మరిన్ని పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. వీటితో పాటు వాకింగ్ ట్రాకును కూడా ఏర్పాటు చేస్తే తమకు ఎంతగానో వెసులుబాటుగా వుంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు పి.ఆదినారాయణ, రామారావు, నర్సింగరావు, ప్రసాదు, వైకుంఠరావు, రమణ తదితరులు అందజేసిన వినతికి శ్రీధర్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపడతానని హామి ఇచ్చారు.

# యువగళానికి తరలిన తెలుగుతమ్ముళ్లు

కొయ్యూరు, డిసెంబర్20, ప్రభాతవార్త



భోగాపురంలో బుధవారం నిర్వహించిన యువగళం ముగింపు బహిరంగసభకు మండలంనుండి తెలుగుతమ్ముళ్లు అధికసంఖ్యలో బయలుదేరి వెళ్లారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, అలాగే జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌ల నేతృత్వంలో వేర్వేరుగా తమ్ముళ్లు వాహనాలపై యువగళానికి తరలివెళ్లారు. మండలంనుండి అధికసంఖ్యలో టిడిపికార్యకర్తలు బయలుదేరి వెళ్లినప్పటికీ రెండువర్గాలుగా చీలిపోయి వెళ్లడం స్థానికంగా టిడిపి వర్సెస్ టిడిపిగా పోటీ కనిపించింది. కొంతమంది తమ్ముళ్లు తాము ఎవరి వర్గంకాదంటూ, తాము టిడిపి వర్గంమాత్రమేనంటూ, పార్టీ ఎవరికి టికెట్ కేటాయించినా పార్టీ గెలుపుకు కృషిచేస్తామంటూ యువగళానికి ఉత్సాహంతో వెళ్లడం కనిపించింది. కాగా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి ఇన్‌ఛార్జి వంతలరాజేశ్వరి నేతృత్వంలో బయలుదేరిన టిడిపిశ్రేణుల వాహనాలు కూడా మండలకేంద్రం మీదుగా వెళ్లడంతో బుధవారం మండలకేంద్రంలో టిడిపిశ్రేణుల హడావుడి కనిపించింది.

# యువగళం పాదయాత్రకు 55వ వార్డు టిడిపి అభిమానులు

జగదాంబ, డిసెంబర్ 20, ప్రభాతవార్త



యువగళం మహాసభకు రాష్ట్ర తెలుగు మహిళ అధికారప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో 55వ వార్డు నుంచి భారీ ర్యాలీగా తరలివెళ్ళిన టిడిపి కార ్యకర్తలు, అభిమానులు, వార్డు కమిటి సభ్యులు జి.వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, ఎం.అప్పలనాయుడు, జె.ప్రకాష్,బి.శ్రీకాంత్, ఎం.దేవి, డి.లీలావతి, తదితరులు యువగళం సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వెళ్ళేందుకు ముందుగా డా.ఈతలపాక సుజాత జెండా ఊపి కార్లు, బైక్‌ల ర్యాలీని ప్రారంభించారు.

# అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, డిసెంబర్ 20, ప్రభాతవార్త



గాయనీమని పల్లా సారథ్యంలో బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది.ముందుగా సంస్థ అధినేత మనుపల్లా, పి.శ్యామ్‌సుందర్, ట్రాన్స చిరంజీవి, చంద్రకళ ప్రభృతులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కొత్త మధురగీతాలో గాయకుల నాయుడు, రాంబాబు, వెంకటేష్, సురేష్‌ఖన్నా, మనోహార్, శ్యామ్‌సుందర్, మాదురి, శ్రీదేవి, సివిరాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శైలజామిరాజ్,రంజిత, అప్పారావు తదితరులు ఆలపించి సభను ఆకట్టుకున్నారు. చంద్రకళ వ్యాఖ్యాతగా వ్యవహారించారు. చిరంజీవి ట్రాక్స్,రాక్ అప్పారావు సౌండ్స్‌తో సహకరించారు.

# ఆడుదాం ఆంధ్రాలో అధికారులు ప్రజాప్రతినిధుల క్రికెట్

## -వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో రసవత్తరంగా సాగిన మ్యాచ్





విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు విశాఖలో బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు మధ్య జరిగిన 20-20క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. ఆంధ్ర వారియర్స్ ఆంధ్ర జెయింట్స్ మధ్య హోరాహోరా గా ఈ మ్యాచ్ జరిగింది. ఆంధ్ర జెయింట్స్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆంధ్ర వారియర్స్ కు నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ కెప్టెన్లుగా వ్యవహరించారు. ఆంధ్ర జెయింట్స్ మొదటి 10ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 118పరుగులు చేసింది. ఈ టీం కెప్టెన్ గుడివాడ అమర్నాథ్ 35 పరుగులు చేయడగా సందీప్ సాయి 62పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన ఆంధ్ర వారియర్స్ 117పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో త్రినాథ్ 37, రామకృష్ణ 12, రాజీవ్ కుమార్ 14, సంతోష్, 44 పరుగులు చేశారు. 10ఎక్స్ట్రా పరుగులుతో వారియర్స్ 117 పరుగులు సాధించింది. తొలి ఇన్నింగ్లో ఆంధ్రజెయింట్స్ ఒక పరుగు అధిక్యతతో నిలిచింది.

# జనం మెచ్చే సేవకుడు -జననేత జగన్మోహానుడు : ముత్తంశెట్టి



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కారయక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా వార్డు ప్రెసిడెంట్ పోతిన శ్రీను ఆధ్వర్యంలో 7వ వార్డు కృష్ణా నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా వైసీపీ పార్టీ జెండా ను అవిష్కరించి ఈనాలుగు ఏళ్ళలో ప్రభుత్వ అధికారులు అందించిన నివేదిక తో కూడిన సంక్షేమం అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ప్లేక్సీ రూపంలో ఆవిష్కరించిన దానిని ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం కార య్రక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు సుభిఓంగా ధైర్యంగా బ్రతకాలి బుడుగు బలహీనల వర్గాల వారు తలెత్తుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నా పేద విద్యార్థులకు కార్పొరేటర్ విద్య అందాలన్నా పేద మధ్య తరగతి ప్రజలుకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందాలన్నా రైతన్నలు హత్యహత్య ఆగి వ్యవసాయిం దండగ లా చేసుకోవాలన్నా మహిళా అక్క చెల్లిళ్ళు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నా మహిళలకు రక్షణ అందుబాటులో ఉండాలి అన్నా రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి గా మళ్ళీ రావాలి కావాలి ఆయన రావాలి అంటే భీమిలి నియోజకవర్గం లో ముత్తంశెట్టి అను నన్ను రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అని తెలిపే బుక్ లెట్ లను మహిళలకు ముత్తంశెట్టి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయాన్ని నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు ప్రజలకు వద్దకు వెళ్ళి వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ 7వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న జి.వి.




విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం లో 21వ వార్డులో మధుపడా రవికుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో గన్నమనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. 21వ వార్డులో బుధవారం ఏయూ అవుట్ గేట్ డౌన్‌లో సచివాలయం పరిధిలో సుమారు 7కోట్లు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులు వివరాల బోర్డు జీవీ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు డ్వాక్రా ఆర్పీలు, సంఘాలు గృహసారథులు, వాలంటీర్లు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## స్వామి వారి సేవలు పునరుద్ధరించండి

### టిటిడి చైర్మన్‌ని కలిసిన నక్కపల్లి మండలం వైస్ ఎంపిపి నానాజీ



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించవలసిన ఉత్సవములను పూర్వ పద్దతిలో యదావిధిగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని నక్కపల్లి మండలం వైస్ ఎంపిపి వీసం నానాజీ బృందం బుధవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఉపమాక దేవాలయంనకు సంబంధించి చేపట్టవలసిన సాంప్రదాయ ఉత్సవాలను సంబంధిత అధికారులు ఆర్థిక పరమైన అంశాలతో ముడిపెడుతూ ఎటువంటి ఉత్సవాలను నిర్వహించడం లేదని చెప్పారు. దీనివల్ల అటు టిటిడి ప్రతిష్ఠతో పాటు స్థానిక దేవాలయం వైభవం కూడా మసకబారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి స్పందిస్తూ తక్షణమే ఉపమాక వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించవలసిన ఉత్సవాలను టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం టిటిడి అధికారులు స్వామి వారి ఉత్సవాలలో వాహన సేవలకు సంబంధించి ఒకలక్షా ఇరవై వేల రూపాయలు విడుదల చేస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వడం పట్ల వీసం నానాజీ ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా నానాజీ తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 సంవత్సరంలో రెండోసారి ముఖ్యమంత్రి కావాలని ఆయన జన్మదిన సందర్భంగా దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దర్శించుకున్న సందర్భంలో పూజలు నిర్వహించారు. టిటిడి చైర్మన్ భూమాన కరుణాకర్ రెడ్డిని కలసి అభినందనలు తెలిపారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు రావాలని నానాజీ చైర్మన్ ఆహ్వానించారు. తప్పనిసరిగా రావడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీసం నానాజీ టిటిడి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపమాక ఎంపిటిసి కొల్లాటి పార్వతీ బుజ్జి, నక్కపల్లి గ్రామానికి చెందిన అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, బంగారాజు పాల్గొన్నారు.

## యువ జర్నలిస్ట్ బంగారు చిట్టికి సత్కారం



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్ బంగారు చిట్టిని న్యూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. న్యూ హెూప్ పౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని న్యూ హెూప్ పౌండేషన్ చైర్మన్ నాగమల్లేశ్వరి సారధ్యంలో సత్కరించారు. మీడియా రంగంలో ఉంటూ, ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్న బంగారు చిట్టిని సత్కరించారు. నేటి యవతకు బంగారు చిట్టి ఆదర్శమని అతిథులు అభివర్ణించారు. బీజేపి నేత తోట నగేష్, వైసిపి నాయకులు చిక్కాల రామారావు పాల్గొన్నారు.

## పోలిపల్లికి తరలి వెళ్లిన టిడిపి కార్యకర్తలు



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా భోగాపురం వద్ద ఉన్న పోలిపల్లి సమీపంలో జరిగిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా యువగలం ముగింపు సభకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గ నలుమూలల నుంచి కార్యకర్తలు మహిళలు నాయకులు తరలి వెళ్లారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్లాస్టిక్-ఫ్రీ క్యాంపస్‌గా సీతం ఇంజనీరింగ్ కళాశాల



మాధవధార, డిసెంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్లాస్టిక్–ఫ్రీ క్యాంపస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ సవాళ్లను పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. డిస్ట్రిక్ట్ ఎకో ఎస్.డి.జి 2023లో భాగంగా సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్లాస్టిక్–ఫ్రీ క్యాంపస్‌ను అమలుచేసింది. ఇది ఎస్.డి.జి ద్వారా ప్రారంభించబడింది. డిసెంబరు 6 నుంచి వివిధ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై అవగాహనను వీడియో ప్రచారం ప్రారంభించింది. సభ్యులు పాలీథిలీన్ బ్యాగ్ల చరిత్రను అధ్యయనం చేసి ప్రత్యామ్నాయ పరిహారాలను సూచించడానికి వీడి యోలను తయారు చేశారు. ఈ అద్భుత వీడియోలు అవగాహన పెంచడానికి ప్రభావంశాలను అధికం చేయడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం చేయబడ్డాయి. పర్యావరణ అభివృద్ధిని, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను విస్తృతంగా ఉపయోగించడానికి విద్యార్థులు, అధ్యాపకుల నుంచి సానుకూల స్పందన లభించింది. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును సృష్టించేందుకు సుస్థిర అభివృద్ధి ఒక నిబద్ధత అని పునరుద్ఘాటించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు, నైతిక బాధ్యత కూడా అని అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి కళాశాల ద్వారా ఇది అద్భుతమైన చొరవ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరసన



వి.ఆర్.పురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న న్యాయపోరాటం, నిరసన దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరాయి. బుధవారం మండల కేంద్రం రేఖపల్లి జంక్షన్ లోని అంగన్ వాడీల దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, జిల్లా సహాయ సభ్యులు సున్నం రంగమ్మలు సందర్శించి, దీక్ష పరులకు పూలమాలవేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, రంగమ్మలు మాట్లాడారు. అంగన్ వాడీల దీక్షలను భగ్నం చేయటం కోసం అధికారులను ప్రభుత్వం ప్రయత్నాన్నించిన తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారుల చేత ఎన్ని కుయుక్తులు పన్నినా, అంగన్ వాడీలు ముక్కవోని ధైర్యంతో సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్న బాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల నాగేశ్వరరావు, చల్లా హేజరత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


## అంగన్ వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలకు అటాచ్ చేయటం సరికాదు : యూటిఫ్



వి.ఆర్.పురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత తొమ్మిది రోజులుగా నిరసనలు తెలుపుతున్న, అంగన్ వాడీలను ఇబ్బంది పెట్టటం కోసం అధికారులు ప్రాథమిక పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలను అటాచ్ చేయటం సరికాదని యూటిఫ్ పేర్కొంది. బుధవారం ఆ మేరకు యూటిఫ్ నాయకుల బృందం సభ్యులు తహాశీల్దార్, ఎంపిడీఓ, ఎంఇఓ. కార్యాలయాల్లో వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా యూటిఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు మాట్లాడారు. అంగన్ వాడీలు చేస్తున్న పోరాటంలో న్యాయముందన్నారు. అంగన్ వాడీల పోరాటానికి యూటిఫ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూటిఫ్ మండల అధ్యక్షులు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎన్. జగదీష్, కార్యదర్శులు, ఒ.మంగారావు రెడ్డి, ఎస్. అజయ్, ఎం.బాబు, పి.రామారావు, టి.అర్జున్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్. శాంతకుమారి ఎం.విజయ, ఎన్.ప్రసాద్, ఎస్.ప్రేమకుమార్, ఎస్. చందరావు తదితరులు పాల్గొన్నారు.


## తెదేపా ఎన్నికల శంఖారావం సభకు తరలివెళ్లిన 62వ వార్డ్ తెదేపా శ్రేణులు



గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయనగరం పోలిపల్లి ప్రాంతంలో బుధవారం జరుగనున్న యువగళం నవశకం ముగింపు సభకు, పారిశ్రామిక ప్రాంత 62వ వార్డ్ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## 26నుంచి నిరవధిక సమ్మె.. జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు



గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీ నుంచి జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, యుసిడి, వెటర్నరీ, పార్కు, తదితర కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ కార్యదర్శి గొలగాని మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్కు అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18500 చెల్లించాలని, డిమాండ్ చేశారు. జోను–6 ఏఎంఓహెచ్‌ను కూడా కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఇప్పటికే కొన్ని వార్డులు ఐదే కార్మికులు రాలేదు అని, సప్లిమెంటరీ బిల్లులు విషయంపై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో గొలగాని అప్పారావు, (జనరల్ సెక్రెటరీ) గొల్ల రాము, గణేష్ నక్క నాగరాజు, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు భిక్షాటన



అరకులోయ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో బుధవారం సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడిలు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో ఎనిమిదో రోజున అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, బిక్షటన చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. అరకులోయ ప్రధాన రహదారిలో అంగన్వాడీలు ప్రతి ఒక్కరి దగ్గర వెళ్లి తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడంతో భిక్షాటన చేసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలు పెంచుతామని, అంగన్వాడీల సమస్యలు మా ప్రభుత్వం వస్తే పరిష్కరిస్తామని చెప్పి మోసం చేశారని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి కి కావాల్సింది ఓట్లు మాత్రమేనని అన్నారు. సచివాలయం ఉద్యోగులతో అంగన్వాడి సెంటర్ల తాళాలు బద్దలు కొట్టడం పిరికి పందేచర్యతో సమానమని అన్నారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కారం చేయాలని, లేని యెడల పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సంఘం నాయకులు డి.నాగమ్మ, పి.వెంకట్ లక్ష్మి, కే.లక్ష్మి, రాధభారతి, ఎస్ నిర్మల, పూజరి గౌరమ్మ, వంజన, చంప, లలిత, భవాని, సీత అంగన్వాడి టీచర్ హెల్పర్లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో అరకు డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



అరకులోయ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఏయూ అంతర్ కళాశాలలో ఈనెల 12న జరిగిన అథ్లెటిక్స్ మీట్లో అరకు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పురుషుల విభాగంలో ఎస్ అప్పలరాజు షాట్ పుట్‌లో మొదటి స్థానంలో నిలవగా, ఆర్ సాయి శ్రీనివాస్ త్రిపుల్ జంప్లో తృతీయ స్థానంలో, గోపాలకృష్ణ త్రిపుల్ జంప్‌లో మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా లాంగ్ జంప్‌లో మొదటి స్థానంలో నిలిచారు. 4 100 మీటర్స్ రిలే విభాగంలో జి మధు సాయి శ్రీనివాస్, ఎస్ సోమేశ్వరరావు, టి గోపాలకృష్ణ నలుగురు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి కళాశాలకి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ పి నాగబాబు, పి డి అప్పారావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.


## భాగ్యలక్ష్మికి అభినందన



గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

స్త్రీ వన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారాన్ని అందించిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం అభినందన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ అవార్డ్ తమ సంస్థలో పనిచేసే భాగ్యలక్ష్మికి రావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ భాగ్యలక్ష్మి ఈ అవార్డుకు అర్హురాలని, ఆమె విద్యారంగంలో, యువజన వ్యవహారాల్లో చేసిన కృషికి తగిన గుర్తింపని అన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. సమావేశంలో సుపీరియర్స్ సిస్టర్ ఎల్సీ,సిస్టర్ జయశీల, సిస్టర్ జానీస్, సిస్టర్ రును, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, పూర్వ విద్యార్థినుల సంఘ ప్రతినిధి ముస్తారి బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావ సభకు తరలి వెళ్లిన గాజువాక టిడిపి శ్రేణులు



గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపిల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావ సభకు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు సారథ్యంలో సుమారు 5000 మంది పైచిలుక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారువెళ్లారు. పాత గాజువాక జంక్షన్‌లో నియోజవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, 64వ అధ్యక్షులు కొవిరి హరికృష్ణ, 65 వార్డ్ అధ్యక్షులు రాట్టి వాసు, గోమాడు వాసు, 73వ అధ్యక్షులు గొలగాని రమణ, 74వ అధ్యక్షులు వీయ్యపు కొండబాబు, తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు, 75 వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు సిముసిర్ శ్రీనివాసరావు, ములకప్పల్లి పెంటయ్య, ఎండి రఫీ. తదితరులు పాల్గొన్నారు.

## మాత శ్రీను ఆధ్వర్యంలో యువగళం-నవశకం ముగింపు సభకు తరలివెళ్లిన తెదేపా శ్రేణులు

గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

విజయనగరం పోలిపిల్లి ప్రాంతంలో జరుగు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ యువగళం నవశకం ముగింపు బహిరంగ సభకు జీవీఎంసీ 60వ వార్డు తెదేపా అధ్యక్షులు మాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు బుధవారం భారీగా తరలివెళ్లారు. తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని మాత శ్రీను తెలిపారు. బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జెస్ క్లస్టర్ ఇంచార్జ్స్, జిల్లా రాష్ట్ర పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టావా!



హుకుంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు నేటి ప్రభుత్వానికి పట్టావా అని ఐద్వామహిళ జిల్లా కార్యదర్శి హైమావతి ప్రశ్నించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నుంచి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి దుకాణాల వద్ద భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతల, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టి బాలమైన ఆహారం అందించే అంగన్వాడీలు నేడు రోడ్డు పడటానికి నేటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం అన్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చాలని న్యాయమైన డిమాండ్ ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. నేడు అంగన్వాడీలపై జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రంలో ప్రతి ఒకరు మద్దతు ప్రకటించి వారికి న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమ గౌరవ అధ్యక్షురాలు కే కొండమ్మ, సెక్రెటరీ డి వసంతకుమారి, ప్రెసిడెంట్ వి విజేత, కమిటీ సభ్యులు బి సుధా, కే భాగ్యలక్ష్మి, సిహెచ్ రాజేశ్వరి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమన్నపాలెంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



అడ్డతీగల, డిసెంబర్20, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం సోమన్నపాలెం పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ కించు పెద్దబ్బాయి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, సెంట్రల్ కాఫీ బోర్డు మెంబర్ కురస ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రతి పేదవాడి అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతంలో రహదారుల నిర్మాణం, విద్యా, వ్యవసాయం కొరకు, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. రైతులకు వ్యవసాయం కొరకు మందుల పిచికారి కోసం డ్రోన్లను 80 శాతం సబ్సిడీతో అందిస్తుందని తెలిపారు. పంచాయతీ సర్పంచ్ కించు పెద్దబ్బాయి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం డిజిటల్ స్క్రీన్‌పై కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సోమన్నపాలెం ఉపసర్పంచ్ తీగల వెంకన్న (వాసు), ప్రభుత్వ వైద్యురాలు స్పందన, వెలుగు సీసీ వెంకటలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి రాహుల్, డిజిటల్ అసిస్టెంట్ సుమన్, అగ్రికల్చర్ అసిస్టెంట్ అర్.రాజబాబు, సోమన్నపాలెం పంచాయతీ గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## వీడియో క్లిప్పింగ్స్ ద్వారా విద్యా బోధన చేయాలి...



యలమంచిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులకు తప్పనిసరిగా వీడియో క్లిప్పింగ్స్ ద్వారా విద్యా బోధన చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. గురువారం చింతపల్లిలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ యలమంచిలి పట్టణంలో ఎండిఓ కార్యాలయాన్ని దగ్గర ఆగారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులతో ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు బోధనకు సంబంధించిన విషయాలను అడిగారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తప్పనిసరిగా వీడియో క్లిప్పింగ్ ద్వారా విద్యా బోధనచేయాలని తెలిపారు. దీని ద్వారా తరగతి గతిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పెరుగుతుందని తెలియజేశారు. అధికారులు పాఠశాలలను తనిఖీ చేసేటప్పుడు విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే అంశాలు ఏ మేరకు అర్థమవుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించాలని ఇలా వెళ్లి అలా వెళ్ళిపోవడం కాదని ప్రస్తుతం చాక్పీసులతో బోర్డు మీద చెప్పే దానికన్నా మెదడును ఉపయోగించి విద్యార్థులకు ఏ విధంగా పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయో తెలుసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి జ్యోతి కుమారి అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మహాలక్ష్మమ్మ డిప్యూటీ డిఇఓ అప్పారావు, తహశీల్దార్ రాణి అమ్మాజీ ఎంఈఓలు అరుణ్ కుమార్, మీనాక్షి, ఎండిఓ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలి వెళ్లిన జనసేన నాయకులు



నర్సీపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా పోలిపల్లిలో జరిగే యువగళం పాదయాత్ర ముగింపు సభకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు భారీగా తరలివెళ్లారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో వీరంతా నర్సీపట్నం నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ సభకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరవుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి ప్రభుత్వం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కొప్పాక కళ్యాణ్, వూడి తాతబాబు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం సభ కరపత్రాలను ఆవిష్కరించిన ఆర్డీవో



నర్సీపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

నర్సీపట్నం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమం కరపత్రాలను బుధవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి జయరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సనాతన సంస్కృతిక సంప్రదాయాలు విశిష్టతను తెలిపే కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో వెలగా నారాయణరావు, జగన్నాథ్, అరవింద్ కుమార్ రాజు, సురేష్ పాల్గొన్నారు.

## నేడు సిఎం పర్యటనను అందరు హాజరై విజయవంతం చేయండి

### జీకేవీధి జెడ్పీటీసీ కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

నేడు చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను పార్టీ శ్రేణుల ఐక్యతతో విజయవంతం చేయాలని జీకేవీది జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. బుధవారం సీఎం పర్యటన నేపథ్యంలో జన సమీకరణలో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి తీములు బంధ, నూతులు, నక్కలమెట్ట పలు గ్రామాలలో పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు అందరూ తరలి రావాలని మన ప్రాంతాలలో వైఎస్ఆర్సీపీ ప్రభంజనాన్ని చాటి చెప్పాలని, విజయవంతంగా సభను జయప్రదం చేయాలని కోరారు. వైస్ ఎంపిపిలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేముడు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైసిపి నాయకులు అరుణ్, కంకిపాటి గిరిప్రసాద్, బాబీ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన

### ముఖ్యమంత్రి సభకు జన సమీకరణ చేస్తున్న సర్పంచ్ రామకృష్ణ



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు చింతపల్లి పర్యటిస్తున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దామనాపల్లి సర్పంచ్, జీకేవిధి మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ పంచాయితీలో యువతతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని, కోరుతూ జనాన్ని సమీకరిస్తున్నారు. పంచాయితీలో పలు గ్రామాలను సందర్శించి ముఖ్యమంత్రి మన ప్రాంతానికి పర్యటించడం హర్షించదగ్గ విషయమని, ఆయన పరిపాలనలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పలాలు పొందుతున్నామని అన్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశానికి తరలిరావాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ అరుకు ఇర్మియ తదితరులు పాల్గొన్నారు.

## తాచేరు బ్రిడ్జికి వెంటనే మరమ్మతులు చేపట్టండి



చోడవరం, డిసెంబరు 20, ప్రభాతవార్త

భీమిలి నర్సీపట్నం రోడ్లో బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట దగ్గర తాచేరు బ్రిడ్జి కుంగి అతిపెద్ద ప్రాణ నష్టం తప్పిందని రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడిందని వెంటనే బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీడియా ప్యానల్ సభ్యులు ఈర్ల శ్రీరామ్ మూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం దెబ్బతిన్న బ్రిడ్జిని బిజెపి బృందం పరిశీలించింది. అనంతరం మాట్లాడుతూ సరైన మరమత్తులు లేక పట్టించుకునే పరిస్థితులు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రహదారి అయినందున ప్రభుత్వం వెంటనే డైవర్షన్ రోడ్డు నిర్మించి ఆ పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించవలసినదిగా కోరుతున్నారు. బిజెపి పార్టీ గ్రామస్థాయి నాయకులు నుండి రాష్ట్రస్థాయి నాయకులు వరకు పూర్తిస్థాయిలో విచారణ చేసి సదరు రిపోర్టును ప్రభుత్వానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి ఆర్ అండ్ బి అధికారులకు మెమోరాండం పంపిస్తామన్నారు.

## కూలిన బ్రిడ్జిని పరిశీలించిన ధర్మశ్రీ



చోడవరం, డిసెంబరు 20, ప్రభాతవార్త

బి.యన్ రోడ్డులో వడ్డాది విజయరామరాజుపేట మధ్యలో ఉన్న బ్రిడ్జి బుధవారం ఉదయం కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో నేను అధికారంలో రాగానే ఈ బి.ఎన్ రోడ్డు కోసం ప్రభుత్వం నుంచి 120 కోట్లు నిధులు మంజూరు చేయించాను అని అన్నారు. అయితే ఈ రోడ్డు కాంట్రాక్టర్ టిడిపికి చెందిన వ్యక్తి అందులో అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన మొదటి నుంచి పనులు ఆలస్యంగానే చేస్తున్నారని తెలిపారు. ఆయన గురించి ఎన్నోసార్లు అధికారుల తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశానని అన్నారు. అలాగే ప్రభుత్వం దృష్టికి కూడా ఎన్నోసార్లు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఏదేమైనా సీఎం దగ్గరకు వెళ్లి ఈ బి.యన్ రోడ్డు ని అలాగే ఈ రోడ్డు మార్గంలో ఉన్న బ్రిడ్జిలను పూర్తి చేస్తానని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మానవ హక్కుల డిపెండర్స్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రబోయిని సింహాచలం ప్రమాణ స్వీకారం



పాడేరు, డిసెంబర్20, ప్రభాతవార్త

అంతర్జాతీయ మానవ హక్కుల డిఫెండర్స్ అధ్యక్షులు మినికేటన్ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యి నూతన రాష్ట్ర అధ్యక్షులు కుర్రబోయిని సింహాచలంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలు 1/70 చట్టం అమలు, జీఓ నెం.3 పునవృద్దరణ, ఆరోగ్య సేవాలు, విద్య హక్కు చట్టం అమలు, పోలీస్ వ్యవస్థ పని తీరుపై అతని దృష్టికి తీసుకొని వెళ్లారు. దీనికి అంతర్జాతీయ మానవ హక్కుల డిఫెండర్స్ అధ్యక్షులు మినికేటన్ పట్నాయక్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యలు రాష్ట్రపతి దృష్టికి తీసుకుని వెళ్తాననీ అయన హామీ ఇచ్చారు. ఈ కార్య్రమానికి అంతర్జాతీయ మానవ హక్కుల డిఫెండర్స్ అధ్యక్షులు మినుకేటన్ పట్నాయక్, జాతీయ అధ్యక్షుడు హరి, హెూమ్ గిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఈశ్వరరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు సూర్య ప్రకాష్, అరకు మండల అధ్యక్షులు సమరిడి నరేష్, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస



పాడేరు, డిసెంబర్20, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస తెలి పారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన రెగ్యు లైజేషన్ హామీను తక్షణమే అమలు చేసి సమ్మెను విరమింప చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి అప్పలనరస డిమాండ్ చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగాలు నిర్వహిస్తున్న సమ్మె కార్యక్రమాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులేషన్ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ నాలుగున్నర సంవత్సరాలైనా కనీసం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పరిగణలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సులో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులైజేషన్ చేసేందుకు ఎటువంటి చర్యలకు సిఫార్సు కూడా చేయలేదు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రెగ్యులేషన్ చేయకపోగా గత నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వల్ల రాష్ట్రంలో ఉన్న సుమారు 26,000 మంది ఉద్యమ బాట పట్టారని తెలియజేశారు. డిజిటల్ ఎడ్యుకేషన్ పేరుతో ట్యాబులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి బైజుస్ అనే కార్పొరేట్ కంపెనీతో ఒప్పందం చేసుకొని ప్రపంచ బ్యాంకు నుంచి 2000 కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి కనీసం విద్యారంగంలో అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులపై వివక్షత ప్రదర్శించడం దారుణం అన్నారు. గత మూడు నెలల నుండి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు వివిధ రూపాల్లో ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకెళ్లిన నిమ్మక నేరెత్తినట్టే వ్యవహరించడం దారుణం అన్నారు. సమ్మె విరమణకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని లేనియెడల కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యాభ్యసిస్తున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షకు దగ్గరవుతున్న కాలంలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై విద్యార్థుల మానసిక స్థైర్యం కోల్పోతారని పేర్కొన్నారు. పరీక్ష రాసేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తోపాటు మొండిగా వ్యవహరించడం వల్ల వివిధ వర్గాల ప్రజలు అశాంతి గురై ఆందోళనలు చేస్తున్నారని ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది సమ్మె, ధర్నాలతో ఉద్యమం కొనసాగిస్తుందని ఇది జగన్ ప్రభుత్వం వైఫల్యం మని పేర్కొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు
ప్రజాభిమానమే ఆస్తిగా,
స్వార్థమెరుగని నాయకునిగా
పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
బి.కాశీవిశ్వనాథం
B.E., F.I.V., M.I.E.,
వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు,
నర్సీపట్నం నియోజకవర్గ పరిశీలకులు
VISHWANADH AVENUES
Destination to Premium Homes


జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ యు.వి.రమణమూర్తిరాజు
(కన్నబాబు)
యలమంచిలి నియోజకవర్గ
శాసనసభ్యులు
జనహితమే లక్ష్యం, జగనన్నకే సాధ్యం...
నవశకానికి నాంది... సంక్షేమ సారధి,
బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
యు.సుకుమార్‌వర్మ
(తేజ)
మాజీ డిసిసిబి చైర్మన్


జై జై జగన్
జై జై జగన్
జననేతకు
జన్మదిన శుభాకాంక్షలు
పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , సంక్షేమ పథకాల సృష్టికర్త,
నవరత్నాల ఆవిష్కర్త, అభినవ పూలే, 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో
ఏ ముఖ్యమంత్రి అమలు చెయ్యనటువంటి సంక్షేమ పథకాలు, రైతుకు ఊపిరి పోసే రైతు భరోసా
వంటి కార్యక్రమాలు, నాడు-నేడు కార్యక్రమాల ద్వారా విద్య, వైద్య రంగాలలో
విప్లవాత్మకమైన మార్పులు, మహిళా సాధికారిత కొరకు ఆర్థిక భరోసా కార్యక్రమాలు,
నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికముగా అభివృద్ధి చేసి,
అశేష భారతావనిలో మన ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపి, ఆంధ్ర ప్రజలకు స్వర్ణయుగ పరిపాలన
రుచి చూపిస్తున్న నవయుగ వైతాళికుడు, సమకాలీన రాజకీయాలలో మచ్చుతునక,
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
తెలుపుకుంటూ... ఉదయపు సూర్యకిరణాలలా మీ ఆలోచనలు, మీ ఆశయాలతో
మన రాష్ట్ర భవిత ప్రకాశించాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తూ, మీరు నిండు నూరేళ్ళు,
ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని మనసారా కోరుకుంటూ...
ప్రతి క్షణం... ప్రజాహితం
కె.కె రాజు
రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్
విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, YSRCP
మహనీయుల స్వప్నం... జగనన్న సంకల్పం...

## ఎల్విన్‌పేట ఎస్‌ఐగా శివప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్ నూతన ఎస్.ఐగా బి.శివప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్.ఐగా పని చేసిన షణ్ముఖరావు కురుపాం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్.ఐ శివప్రసాద్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకై తాను కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుని తమ శాఖాధికారుల సహకారంతో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజలతో స్నేహభావంతో మిగిలి పోలీస్ ఫ్రెండ్లీకి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎస్.ఐ శివప్రసాద్ తెలిపారు.

## పంచగవ్య తయారీ రైతులకు ఎంతో దోహదపడుతుంది....



పాచిపెంట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పంచగవ్య పిచికారి చేయడం వల్ల రైతులకు ఇరవైశాతం అధిక దిగుబడులు వస్తుందని పంచగవ్య తయారు చేయడం రైతులకు ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో బొబ్బిలి వలస గ్రామంలో మహిళ రైతు బి.విజయమ్మ గత ఆరు సంవత్సరాలుగా తన రెండు ఎకరాల జీడిమామిడి, మామిడి తోటలకు పంచగవ్య వాడుతున్నారని ఈ సంత్సరం పత్తికి కూడా పంచగవ్య పిచికారి చేయడం జరిగిందని పత్తిలో ప్రతి సంవత్సరం ఐదున్నర క్వింటాళ్ళు పత్తి దిగుబడి వస్తే ఈ సంవత్సరం ఏడున్నర క్వింటాళ్ళ దిగుబడి వచ్చిందన్నారు. ఆరు సంవత్సరాల క్రితం పంచగవ్య పచికారి చేయడానికి ముందుగా జీడి మామిడి దిగుబడి చాలా తక్కువ వచ్చిందని మొదటి సంవత్సరం పంచగవ్య పిచికారి చేసినప్పుడు ఆకులనీన రాలిపోయి మళ్ళీ కొత్తగా చిగురు వచ్చిందని రెండు సంవత్సరాల నుంచి దిగుబడి పెరుగుతూ వచ్చిందని మొదటి సంవత్సరంతో పోల్చుకుంటే ఆరు సంవత్సరాల తరువాత ఇప్పుడు దిగుబడి మూడింతలు పెరిగిందని తెలిపారు. అంతేకాకుండా జీడి పిక్కలు కొయడం కష్టంగా ఉండేదని పంచగవ్య పిచికారి తరువాత జీడి పండు బాగా తయారవడం వల్ల పిక్కలు సులువుగా కిందకు రాలుతున్నాయని జీడి పిక్కల సేకరణ చాలా సలువుగా జరుగుతుందని తెలిపారు. తయారీ విధానం ఏపిసి ఎస్ఎస్ఎల్ సిఆర్పీ విజయ్ పంచగవ్య తయారీని వివరిస్తూ ఐదు కేజీల ఆవు పేడలో ఆరకేజి నెయ్యి వేసి బాగా కలిపి ఐదు రోజులు ఉంచాలని అరవ రోజు అందులో రెండు లీటర్ల ఆవుపాలు రెండు లీటర్ల పెరుగు మూడు లీటర్ల ఆవు మూత్రం వేసి బాగా కలపాలని ఈ మిశ్రమంలో మూడు లీటర్ల తాటికల్లు, జీలుగ కల్లు, కొబ్బరి నీళ్లు వేసి ఒక కేజి బెల్లం ఒక డజన్ బాగా మగ్గిన అరటి పండ్లు వేసి 15 రోజులు పాటు ఉదయం సాయంత్రం కలుపుతూ ఉంచాలని ఆ తరువాత వడగట్టి వందలీటర్ల నీటికి మూడు నుంచి ఐదు లీటర్ల పంచగవ్య కలిపి అన్ని పంటలపై పిచికారి చేసుకోవచ్చని ఇది ఆరు నెలల పాటు నిల్వ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు మోహన్, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



శృంగవరపుకోట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎస్.కోట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరహిస్తున్న సమ్మెకు ఎస్.కోట కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. గత ఎనిమిది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం 26వేలు రూపాయలు అందజేయాలని పార్టీ అధ్యక్షుడు బంగారు నాయుడు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ అధ్యక్షుడు బంగారునాయుడు తెలిపారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి శ్రీనివాసరావు, ఎస్.కోట నియోజకవర్గ కోఆర్డినేటర్ సభ్యడు హెచ్.నానాజీ, ఎం.అప్పారావు, లక్కవరపుకోట మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు గురుమోహన్, బూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చింతవలస ఇంజనీరింగ్ కళాశాలలో కౌశల్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త



భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ సాంకతిక మండలి సంయుక్తంగా కౌశల్ 2023 పోటీలను నిర్వహించారు. ఈ కార ్యక్రమానికి కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ టి.రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఉపవిద్యాశాఖాధికారి శ్రీప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎంవిజిఆర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ప్రాథమిక క్విజ్‌లో 296 ప్రభుత్వ పాఠశాలల నుంచి 7,200 మంది విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలో 120 పాఠశాలలు పాల్గొన్నాయి. క్విజ్‌కు 36 పాఠశాలలను ప్రత్యక్ష విధానంలో వీరికి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ కె.వి.ఎల్.ఎస్.రాజు, ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతినాయుడు వైస్ ప్రిన్సిపాల్ వై.ఎస్.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు కూడా కబడ్డీ పోటీలు కొనసాగింపు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పట్టణంలో మహిళా పార్కులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండోరోజు కొనసాగాయి. ఈ పోటీలు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది జట్లు క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. బుధవారం కబడ్డీ పోటీల్లో మహిళలు హోరాహోరీగా తలపడ్డారు. ముందుగా కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళా క్రీడాకారులు ఆత్మ స్థైర్యంతో క్రీడా స్ఫూర్తిని కనబరుస్తున్నారన్నారు. ఫైనల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 50,40,30,20తో ట్రోఫీలను కూడా బహూకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## క్రైస్తవ కుటుంబాన్ని ఆదుకున్న సిరిసహస్ర



విజయనగరం అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పేద దళిత క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్నశ్రీను సొల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర చేతుల మీదుగా చీపురుపల్లి మండలం వంగపల్లిపేట, చీపురుపల్లి టౌన్ దళిత క్రిస్టియన్ కాలనీలోగల పేద క్రైస్తవ కుటుంబీకులకు క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలు, ఒక నెల కుటుంబానికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నడవలేని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని చూసి చలించి పంపిణీ చేశారు. సిరిసహస్రకు కృతజ్ఞతలు తెలిపారు. చీపురుపల్లి వైఎస్సార్ సిపి మండల పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపిటిసి దాలయ్య, తోటవాను, రామకృష్ణ, అభిరామ్ పాల్గొన్నారు.

## మేట్ల శిక్షణ కార్యక్రమం

బొబ్బిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న మేట్లకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిలి మండల ఎంపిపి శంబంగి లక్ష్మి,వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలు నివారించడానికి అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులు ఏ విధంగా చేయాలని మందుస్తు కొలతలు, మస్టర్లు తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంబంగి శాంతికుమారి, ఏపిఓ లక్ష్మీపతిరాజు, ఏపిడి జనార్దన్, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ప్రతినిధిగా తనకు అవకాశం ఇస్తే అరకు ఎంపీగా పోటీ చేస్తా



పార్వతీపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మైదాన ప్రాంతాలకు దీటుగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కాకుండా గిరిజనులు ఆర్థికంగా కూడా బలపడటమే తన లక్ష్యమని ప్రముఖ వైద్యుడు, బిజెపి నాయకుడు అయిన హేమనాయక్ అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తనకు చేతనైనంతవరకు తన చేతిలో ఉన్నంత వరకు గిరిజన ప్రాంతాలకు తను ఎన్నో చేశానని, అలాగే గిరిజన ప్రాంతాలలో ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించి, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడమే తన ధ్యేయమన్నారు. తన వృత్తి పరంగా తనకున్న అందుబాటు సౌకర్యాలతో గిరిజనులకు ఎంతో చేయవచ్చుననే అభిప్రాయంతోనే తాను రాజకీయాల్లో ప్రశేశించానని, బిజెపి నాయకత్వం తనకు అవకాశం ఇస్తే తాను గిరిజనులకు ఎంతో చేయాలని అనుకుంటున్నామన్నారు. ఇంతవరకు ఎంతో మంది గిరిజన నాయకులు తమ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించి రాజకీయాలు చేసిన తమ గిరిజనులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో గిరిజన ప్రాంతాలకు నిధులను రప్పించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే తన ఆకాంక్షని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, విద్య వైద్యంపై రాజీలేని పోరాటం ఉంటుందన్నారు. అలాగే గిరిజన సంఘాలు కూడా తరతరాలుగా గిరిజనుల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని, గిరిజన తండాలు అభివృద్ధి చెందాటంటే నిజమైన అర్హుడైన విద్యావేత్త అయిన డాక్టర హేమానాయక్ రాజకీయ పార్టీలు అవకాశమిస్తే తమ బతుకులు బాగుపడతాయని అభిప్రాయంలో ఉన్నట్లు తెలుస్తుంది. గిరిజనుడుగా పుట్టి, గిరిజనులుగా పెరిగిన తనకు తమ ప్రాంత ప్రజల మనోభావాలు, బాధలపై బాగా అవగాహన ఉందని, అందుకే తమ ప్రాంతానికి తమ ప్రజలకు ఏదో చేయాలని ఆరాటంతో తన టిక్కెట్టు ఆశిస్తున్నానని అన్నారు. పార్టీ ఆ దేశమే తనకు శిరోధార్యమన్నారు.

## మాజీ మంత్రి ఆర్.వి.సుజయ్ కృష్ణరంగారావుని అభినందించిన నారా లోకేష్



బొబ్బిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

టీడీపీ అధినేత తనయుడు, యువ నాయకులు నారా లోకేష్ మాజీ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావుని అభినందించారు. నియోజకవర్గ ప్రజల మదిలో సుస్థిర స్థానం సంపాదించినందుకు, క్రమశిక్షణకు హుందా తనంనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చినట్లు సుజయ్‌ను మనసారా అభినందించారు. డిగ్రీ నుంచి ఎంసిఏ వరకు ఎంతో మంది పేద ప్రజలు తమ కళాశాలలో విద్యను కొనసాగించిన అనేక మంది విద్యార్థులు మంచి స్థానంలో ఉన్నందున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## భిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన అంగన్వాడీలు



మక్కువ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి అంగన్వాడీ కార్యకర్తలు బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఫేషియల్ రికగ్నిషన్ హాజరు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మన్మధరావు, గిరిజన సంఘం నాయకులు తాడెంకి ప్రభాకరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుశీల సీతమ్మ ర్యాలీలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలు వంటా వార్పు



రామభద్రపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు వంటవార్పు కార్యక్రమం ద్వారా తమ నిరసన తెలియజేశారు. బుధవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని తమ నిరశన శిబిరం వద్ద వంటవార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిఐటియు కార్యదర్శి బలస శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వారం రోజులుగా అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని, దీని ఫలితమే వచ్చే ఎన్నికల్లో కనబడుతుందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి ఎన్నాళ్ళయినా సమ్మె చేస్తామని తెలిపారు. ముఖ్యంగా అన్ని పార్టీల సహకారంతో పాటు పిల్లల తల్లిదండ్రులు మద్దతు సమ్మెకు లభిస్తుందని, బాలల హక్కుల పరిరక్షణ కోసమైన ప్రభుత్వం స్పందించాలని కోరారు. రోజుకో రకంగా వినూత్న పద్దతులతో సమ్మె చేస్తున్న కార్యక్రమంలో అంగన్వాడీల నాయకులు అరుణ, రమణి, రాధ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు



కురుపాం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్వాడీల కార్యకర్తలు గత వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో అంగన్వాడీలు కార్యకర్తలు సమ్మెలో భాగంగా బిక్షాటన చేశారు. బుధవారం నరవధిక సమ్మెలో కురుపాం షాపులు వద్దకు వెళ్ళి తమకు బిక్ష వేయాల్సిందిగా కోరుతూ ప్రభుత్వం వారిపై చూపుతున్న చిన్నచూపును వివరించి బిక్షం వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు సరోజ, సరళ, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దత్తిరాజేరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలో 25 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మ రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల విజ్ఞానాభివృద్ధిని పెంపొందించుకోవచ్చునన్నారు. మంచి పుస్తకాలు కథలు గ్రంథాలయంలో ఉంటాయన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్య వైద్యం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యశ్రీ వైద్యాన్ని 25 లక్షలకు పెంచి పేదల కళ్లల్లో ఆనందాన్ని చూపించారన్నారు. ప్రతి వ్యక్తికి కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుల కోసం అమ్మఒడి కింద 15 వేలు విద్యాదీవెన కింద 20 వేలు తల్లి ఖాతాలో జమ చేస్తున్నారని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో కొత్త పథకాలు తీసుకొచ్చి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుని నేరుగా వాలంటరీ నియమించి ఇంటివద్దకే పథకాలు అందించారన్నారు. ప్రజలకు ఇంతకన్నా ఏ ముఖ్యమంత్రి చేయలేరన్నారు. మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చేయని విధంగా అన్ని గ్రామాలకు తారు రోడ్డు సిమ్మెంటు రోడ్లు కాలువలు ఇంటింటి కొళాయిలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సిమ్మెంట్ రోడ్లు కాలువలు ఇంటింటి కొళాయిలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జిల్లా బిసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్‌నాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర, ఎఎంసి చైర్మన్ మండల శ్రీనివాసరావు, జిల్లా టెలికం డైరెక్టర చిరంజీవి స్థానిక నాయకులు అప్పలనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది వంటావార్పుతో నిరసన



గరివిడి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారం రోజులుగా నిర్వహిస్తున్న నిరసనలో భాగంగా అంగన్వాడీ సిబ్బంది బుధవారం వంట వార్పు చేసి నిరసన తెలిపారు. ఆరుబయట వంట చేసి అక్కడే అరగించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ సిబ్బందిపై దమనకాండ ప్రదర్శించడం దారుణమని అంగన్వాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి మండి పడ్డారు. పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

## ఎఐటియుసి కన్వీనర్‌గా ఆర్‌విఎస్ కుమార్ ఎన్నిక

పార్వతీపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పార్వతీపురం జిల్లా ఏర్పడక ముందు సిపిఐ, ఎఐటియుసి ఉద్యమ నిర్మాణంలో పూర్తి స్థాయిలో ఎనలేని సేవలందించి కొన్ని అనివార్య కారణాల రీత్యా వైఎస్సార్ పార్టీలోకి వెళ్ళిన ఆర్.వి.ఎస్ కుమార్ బుధవారం కార్మికులు, ఉద్యోగులతో కలిసి మళ్ళీ ఎఐటియుసిలో చేరడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లాలో ఎఐటియుసి నేతృత్వంలో కార్మిక ఉద్యమాలు మరింతగా బలోపేతం కావాలని ఆకాంక్షతో ఆయన మాతృ సంస్థ ఆయన సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఆయన ఎఐటియుసిలో బుధవారం విశాఖపట్నంలో ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ ఉమ్మడి జిల్లాల ప్రదాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి నిర్మాన బాద్యులు పడాల రమణ సమక్షంలో చేరడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.వి.ఎస్.కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం జరిగింది. సింహాద్రి దుర్గారావు, అలజంగి కుమారమ్మలతో పాటు మరికొంత మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## లచ్చిమపేటలో సచివాలయాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్

లక్కవరపుకోట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి సీంగా జగన్ రాష్ట్రం గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కలను సాకారం చేశారని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పల్లె ప్రజలకు అందించాలనే సంకల్పంతో జగనన్న సచివాలయ వ్యవస్థను స్థాపించారని ప్రతి గ్రామంలో సచివాలయ భవనాన్ని నిర్మించి వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా కులం, మతం, పార్టీలో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో అన్నదాతలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా పంట రుణాలు విత్తనాలతో సహా రైతులకు అదిస్తున్నారన్నారు. యేటా రైతుభరోసా కేంద్ర 13500 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి వేసి మరింత ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సిపి ప్రభుత్వం అని కొనియాడారు. అనంతరం వైఎస్సార్ సిపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్టిని బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌చార్జి మెరపల సత్యనారాయణ, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, జెసిఎస్ ఇన్‌చార్జి యడ్ల కిశోర్, సీనియర్ నాయకులు మేళాస్త్రి అప్పారావు, స్థానిక ఎంపిటిసి భూమిరెడ్డి స్వామినాయుడు, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి రామారావు, బోకం అప్పారావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై అంగన్వాడీల వంటా వార్పు



గజపతినగరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్వాడీలు తమ నిరవధిక సమ్మెలో భాగంగా తొమ్మిదవ రోజైన బుధవారం స్థానిక జాతీయ రహదారిపై వంటా, వార్పు కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీలు నల్ల చీరలు ధరించి బుధవారం నాటి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం రోడ్డుపైనే తాము వండిన వంటకాలతో భోజనం చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని ఆపేది లేదని ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి పి.జ్యోతి, అధ్యక్షుడు ఎం.సుభాషిని, నాయకులు సన్యాసమ్మ, నాగమణి, రమణమ్మ, సుజాత, రాములమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ రఘురాజు తిరుమల పాదయాత్ర



శృంగవరపుకోట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మరోకసారి సీఎం కావాలని దృఢ సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన తిరుమల పాదయాత్ర బుధవారంతో ముగిసింది. నవంబర్ 8వ తేదీన ఎస్.కోట మండలం బొడ్డవర ఎమ్మెల్సీ రఘురాజు నివాసం నుంచి ప్రారంభమైన తిరుమల పాదయాత్ర డిసెంబర్ 20వ తేదీతో తిరుమలలో ముగిసింది. మొత్తం 43 రోజులు పాటు రోజుకు దాదాపు 20 కిలోమీటర్ల చొప్పున 820 కిలోమీటర్ల మేర ఎమ్మెల్సీ రఘురాజు తిరుమల పాదయాత్ర నిర్వహించారు. డిసెంబర్ 21వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకుంటారు. మొత్తం మీద ఎమ్మెల్సీ రఘురాజు తిరుమల పాదయాత్ర ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది.

## రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం...



కురుపాం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సిటి పద్మావతి అన్నారు. బుధవారం కురుపాంలో గల రైతు భరోసా కేంద్రం నుంచి కొనుగోలు చేసిన దాన్యాన్ని పంపిస్తున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కనుక దళారులకు విక్రయించవద్దని ఆమె రైతులకు కోరారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకుని రైతుబందు కేంద్రాలకు పండించిన పంట తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జడ్పీ టీసీ గొర్లె సుజాత సర్పంచ్ గార సుజాత, కళింగ కోమటి రాష్ట్ర డైరెక్టర్ కొత్తకోట సురేష్, ఎంపిటిసిలు బంగారునాయుడు, స్వామియాజులు, సంతోషి ఎంపిడిఓ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా బీజేపీ ధర్నా



గజపతినగరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నియోజకవర్గ బిజెపి ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం జాతీయ రహదారిపై దర్నా చేపట్టారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకుని దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక చార్జీలతో రాష్ట్ర ప్రజల నెత్తిన ప్రభుత్వం బారం మోపిందన్నారు. పేద ప్రజల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరుక ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. సర్థుబాటు, ట్రూ ఆప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏడిఈకి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గ కో కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్, బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు పిళ్ళా నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి మండపాక భారతి, మండల అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు, ఎస్పీ మోర్చా జిల్లా కార్యదర్శి పొగిరి గౌరి, ఇనుముల సింహచలం, ఈశ్వర్, అప్పారావు, బాస్కర్ పాల్గొన్నారు.

## వైకాపా నుంచి జనసేనలోకి...



గరివిడి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని కొండదాడి గ్రామ వైసిపికి చెందిన 20 కుటుంబాలు చీపురుపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాసరావు సమక్షంలో జనసేనలోకి చేరారు. పార్టీ కండువా కప్పి వారిని విసినిగిరి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు సిగతవిటి నాయుడు, ఎచర్ల లక్ష్మునాయుడు, సాసుబిల్లి రామునాయుడు, శంకర్, ధనంజయ్, ఆదినారాయణ, సింహచలం, తదితరులు పాల్గొన్నారు.

## మంచాడవలసలో వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



పాచిపెంట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

జగనన్న కుటుంబ వైద్య శిబిరానికి మంచాడవలసలో అనుహ్య స్పందన లభిస్తోంది. ఈ వైద్య శిబిరం పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 72 మందికి వైద్య సేవలు అందించారు. సుగురు, బిపి రక్తహీనత తదితర వ్యాధుల తనిఖీలు చేసి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. జగనన్న ఏర్పాటు చేసిన వైద్యం శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రజలదరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం నిరుపేదల వరమని ఆయన అన్నారు. మండలంలో ఒక ఆదివారం తప్ప ప్రతిరోజు వివిధ గ్రామాల్లో జగనన్న కుటుంబ వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు.

## అంగన్వాడీలు వంటావార్పుతో నిరసన



లక్కవరపుకోట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి దిగిన అంగన్వాడీలు బుధవారం తొమ్మిదవ రోజు కూడా సమ్మెను కొనసాగించడంతో మండలంలో అంగన్వాడీ కేంద్రాలు సచివాలయ ఉద్యోగులతో తెరిపించారు. బుధవారం అంగన్వాడీలు కొత్తవలస కేంద్రంగా వంటవార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు చెబుతున్నారు. ఏన్నాళ్ళు ఈ సమ్మె కొనసాగుతుందో అంతవరకు బాలింతలకు పిల్లలకు ఇబ్బందులు తప్పవేమో.

# బాక్సింగ్ పోటీలకు విచ్చేసిన వైసీపీ అధ్యక్షులు కోలా గురువులు



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అతి వైభవంగా బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే విశాఖ వైఎమ్‌సిఏ దగ్గర మంగళవారం మొదలైె రెండవ రోజు సీఎం బాక్సింగ్ కప్ పోటీలు జరుగుతున్నాయి. వైసీపీ విశాఖ పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఒక మంచి కార్యక్రమం నిర్వహించడం క్రీడాకారులను ఈ విధంగా ప్రోత్సహించడం రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులకు తినటానికి ఉండటానికి వచ్చిన యువతి యువకులకు అన్ని సౌకర్యాలతో ఈవిధంగా బాద్యత తీసుకొని ఈకార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది అని కోలా గురువులు అన్నారు. సీఎం కప్ పోటీలో భాగంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు చెప్పి విజేతలను కోలా గురువులు అభినందించారు. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఏం ఎస్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ 13జిల్లాల నుంచి పాల్గొన్న బాక్సింగ్ క్రీడాకారుల మధ్య తొలిరోజు 24బౌట్స్ నేడు 24బౌట్స్ జరిగినట్లు తెలిపారు. సీఎం కప్ పోటీల నిర్వహణకు అన్ని విధాలా సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి నిర్వహణలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం రోజున ముగింపు వేడుకలు నిర్వహించి విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. వైయస్సాఆర్‌సీపీ సీనియర్ నాయకులు గణేష్, సునీల్ అమ్మోరు, పలువురు క్రీడాకారులు కోచ్‌లు పాల్గొన్నారు.







## రైతు సమావేశాన్ని నిర్వహించిన బెస్ట్ ఆగ్రోలైఫ్

జగదాంబ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరిష్కారాలను అందించే సుప్రసిద్ధ సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్, విశాఖపట్నం లోని మద్రిపాలెంలో మోగా-రైతు సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి 450 మంది రైతులు హాజరయ్యారు. టోంబో, అత్రశక్తి, వార్డెన్, ఐఆర్‌ఎం ఎతో సహా బెస్ట్ ఆగ్రోలైప విన్నూత్న ఉత్పత్తులను ఆవిష్కరించడం, ప్రద˘ర్శించడం రైతు సమావేశంలో ప్రధాన ఆకర్షణగా నలిచిన అంశం. బెస్ట్ ఆగ్రో లైప్ అందించిన అత్యాధునిక పరిష్కా రాలపట్ల పూర్తి ఆసక్తిని కనబరిచిన రైతులు ఉత్సామంతో,ఆసక్తితో వీటి గురించి తెల్సుకున్నారు. నేషనల్ మా ర్కెటింగ్ మేనేజర్ నర్సయ్య, డిప్యూటీ జనర్ మేనేజర్ నారాయణరెడ్డి, సహా కంపెనీల ముఖ్యప్రతినిధులు పాల్గొన్నారు. గుంటూరు రీజినల్‌సేల్స్ మేనేజర్ (ఆర్‌ఎస్‌ఎం) శ్రీనివాసరావు, ఎఆర్‌ఎం లునారాయణ, మహబుల సహా ప్రాంతీయ ప్రతినిధులు, స్థానిక రైతులు ఈ సమావేశంఠ పాల్గొన్నారు.






## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంఇఓ ధనుంజయ మజ్జి



కవిటి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఎంఇఒ-1రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులుగా కవిటి మండలానికి ఎంఇఒ-1దనుంజయ మజి జ్జని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల కవిటిమండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు బుధవారంనాడు హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు బుదవారంనాడు కవిటిమండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఎంఇఒ దనుంజయ మజ్జిని ఎంఆర్సి భవనం ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఆప్టో రాష్ట్ర కార్యదర్శి బృందావన్ దొళాయితోపాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న కవిటిమండల ఎంఇఒను, ఎంఇఒ-1రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం అత్యంత హర్షనీయము అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమములో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 22న కనకదుర్గమ్మ రథం వీరఘట్టం రాక

వీరఘట్టం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విజయవాడ నుంచి శ్రీకనకదుర్గమ్మ రథం ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నాం రెండు గంటలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దరిలో వున్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకోనున్నట్లు జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకోనున్నట్లు జగన్నాథస్వామి ఆలయ ప్రధాన అర్చకులు లింగరాజు రథో బుధవారం విలేకర్లకు తెలిపారు. అమ్మవారి రథం రానున్న నేపథ్యంలో భక్తులు, ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికి దర్శించుకుని తరించవల్సిందిగా ఆయన కోరారు. భక్తుల దర్శనం అనంతరం నడుకూరు, విక్రంపురం, రావివలస మీదుగా తోటపల్లికి చేరుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## పదవ తరగతి మోడల్ పేపర్స్ ఆవిష్కరణ



వీరఘట్టం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి సబంధించిన 2024 మోడల్ టెస్ట్ పేపర్లను మండల విద్యాశాఖ అధికారి డి.గౌరునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మోడల్ పేపర్స్ పేద విద్యార్థులకు సరసమైన ధరలో, ఉత్తీర్ణతకి అనుకూలంగా ఉంటాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు అన్నారు. గత సంవత్సరం ఈ మోడల్ పేపర్స్ నుంచి 60 నుంచి 70 శాతం వరకు ప్రశ్నలు వచ్చాయని, నిపుణులతో తయారైన ఈ పేపర్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కురమాన గోవిందరావు, అధ్యక్షులు బోనంగి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, జె.వి.సూర్యప్రకాష్, చంద్రమోహన్, ఎంఎల్ఎస్ నాయుదు, సింహాచలం, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు

కొత్తూరు/పాతపట్నం/మెళియాపుట్టి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో సుమారు వంద కార్లతో భారీ ర్యాలీ చేపట్టారు. అలాగే కొంత మంది బైక్‌లతో కూడా వెళ్లడం జరిగింది. మండల కేంద్రమైన కొత్తూరు రామాలయం వద్ద ప్రారంభమైన కార్ల ర్యాలీ నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం మీదుగా మెళియాపుట్టి, హిరమండలం, ఎల్.ఎన్‌పేట మండలాలను చుట్టిముట్టి భారీ ర్యాలీ చేపట్టారు. ప్రధానంగా కొత్తూరు మాతల, మాకవరం, పొంటూరు, రుగడ, కమలమ్మ కొట్టు, పాతపట్నం, పర్లాఖిమిడి, వసుంధర, కొసమాల, మెళియాపుట్టి, చాపర, పట్టుపురం, గొప్పిలి, కరజాడ టెక్కలిపట్నం పెద్దమడి, పట్టుపురం, చాపర, మెళియాపుట్టి ఆల్ ఆంధ్ర రోడ్‌లో, సుందరాడ, తిడ్డిమి, కొరసవాడ, ధనుపురం, నవతల, అవలింగి, గొట్ట హిరమండలం, ఎల్.ఎన్.పేట, బొర్రంపేట, మళీ ్ల ఎల్ఎన్‌పేట, హిరమండలం, మెట్టూరు, కొత్తూరు వరకు అన్ని మండలాల అందరూ వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు

పాతపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



జన హృదయనేత జగనన్నకు పాతపట్నం వైసీపీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరు ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించి జన్మదినం సందర్భంగా గురువారం జరగబోవు జన్మదిన వేడుకల వివరాలు తెలియజేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారికి జగనన్న పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జగనన్న జన్మదిన కేకులు కత్తిరించి వైసీపీ శ్రేణులు తమ అభిమాన నేత జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించారు. అందుకు గాను మండలంలో గల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, వైసీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెసిఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, వైసీపీ విభాగం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, పనుకు మోహనరావు, పద్ద నేతాజీ, గోకవలస రాము, మజ్జి తిరుపతిరావు, కంటుబోతు గోపి, పైల బోగిరాజు, పోలుబోతు బుద్దు, సాయి, అందవరపు రాజుతో పాటు ప్రదీప్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## నౌపడలో ధనుర్మాసం మేలుకొలుపులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలో నౌపడ గ్రామంలో ధనుర్మాసం ప్రారంభం నుంచి జనవరి 15వ తేదీ వరకు ప్రతిరోజు వేకువజామున యువకులు మేలుకొలుపు నిర్వహిస్తారు. ధనుర్మాస ప్రారంభంకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండడంతో ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ఇంటి ముందు కల్లాపులు రంగవల్లులు గొబ్బెమ్మలతో మహిళలు కన్నెపిల్లలు చేసే సందడికి, భోగి పండుగ వరకు ప్రతిరోజు వివిధ భక్తిగీతాలతో చలికి గడగడ వణుకుతూ ప్రతి వీధిలో తిరుగుతూ మేలుకొలుపుతో గ్రామస్తులకు నిద్ర లేపడం పూర్వం నుంచి వస్తున్న ఆచారంగా అనుసరిస్తూ మేలుకొలుపులు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ధనుర్మాస వేళలో గొప్ప గుర్తింపు ఇస్తూ భజన సాంప్రదాయ, గీతాలతో కొనసాగిస్తూ సంక్రాంతి ప్రత్యేకతను భక్తిగీతాలతో అవగాహన కలిగిస్తూ మేలుకొలుపులను భోగి రోజుతో ముగిస్తారు. ఈ మేలుకొలుపులను నౌపడలో అన్ని వీధులతో పాటు సీతానగరం, మూడు రోడ్ల జంక్షన్ వరకు వేకువజామున సంక్రాంతి వరకు ప్రతిరోజూ నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో కర్రి వవన్, కర్రి శ్రీనివాస్, పిట్ట రాజశేఖర్, కీలుగు దానయ్య, రెయ్య ఉదయ్, మల్లేశ్వర భజన బృందం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలతో ఆనందం

ఆముదాలవలస, డిసెంబర్ 20, ప్రభాతవార్త

సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. శ్రీకాకుళంకు చెందిన దుంపల స్వప్న, జగదీష్ పుట్టినరోజు సందర్భంగా కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు మరెన్నో విస్తృత కార్యక్రమాలు చేపట్టేటట్లు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి నవ్య, బొడ్డేపల్లి అశోక్, రామారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

మెళియాపుట్టు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయాలని మెళియాపుట్టి ఎంపీపీ త్రినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ ఎండయ్య తెలిపారు. వారు బుధవారం వారు మాట్లాడుతూ మెళియాపుట్టి మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీలోని గిరిజన గ్రామంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సైతం హాజరై కేక్ కట్ చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## వంటావార్పుతో వినూత్న నిరసన చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు



కొత్తూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కొత్తూరులో గత తొమ్మిది రోజులుగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమం జరుగుతుంది. అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఈ మేరకు కొత్తూరు మండల కేంద్రంలో సమ్మె వద్ద అంగన్వాడీ కార్యకర్తలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడే భోజనాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు కె.లక్ష్మీహేమ, ధనలక్ష్మి, జలజాక్షి, బోడమ్మ, మధుబాల మాట్లాడుతూ 9 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేదని పైగా ఎమ్మెల్యే మంత్రులతో దుర్భాషలాడిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని వారు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 26వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దురుసుగా వ్యవహరించడం మానుకోవాలని తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కార్మిక సంఘం నేత సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, అంగన్వాడీ నాయకులు, నిర్మల అమ్మాయమ్మ, సుదీష్ణ, శైలజ, మధురవేణి, బాల రమణమ్మ, మోహిని, లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన

హిరమండలం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



హిరమండలం మండల పరిధిలో గల అవలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వినియోగదారునికి ఉండే హక్కులపై హిరమండలం వినియోగదారుల సంఘం అధ్యక్షులు అందవరపు వెంకట సురేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చౌకుబారు ప్రకటనలకు, ప్రలోభాలకు కాకుండా చాలా జాగ్రత్తగా వినియోగదారుడు ఉండాలని తాను తీసుకున్న ప్రతి వస్తువుపై ఖచ్చితంగా రసీదును స్వీకరించాలని, అది వినియోగదారుని హక్కు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.గొల్లవాడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రజలు వినియోగించే ప్రతి వస్తువుపై అవగాహన ఉండాలని ఆన్‌లైన్ ద్వారా కొనే వస్తువులపై చాలా జాగ్రత్తగా వ్యహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రమేష్, ఎల్.మాధవరావు, శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల ఏఓ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .... వేంకటేశ్వరుని కళ్యాణం



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలం దంత గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి, భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సర్పంచ్ గొండు చాందిని మురళి దంపతులచే దేవతా మూర్తుల విగ్రహాలు ప్రతిష్టింప జేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కమనీయంగా వెంకటేశ్వరుని కళ్యాణం నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ కళ్యాణంలో పాల్గొని తిలకించారు. పురోహితులు ఉమా బ్రహ్మపీఠాధిపతి (సింహాచలం) మనోజ్‌శర్మ తదితరులు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత గ్రామస్తులతో పాటు సరియాపల్లి, దాసరిపేట, కురుడు, కొత్తపల్లి, తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## యువగళం ముగింపుసభకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

భోగాపురం మండలం పోలుపల్లి గ్రామం దరి నిర్వహించిన యువగళం నవశకం బహిరంగ సభకు మండలం నుంచి భారీ వాహన సంఖ్యతో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. 226 రోజులు 3132 కిలోమీటర్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన సుదూర పాదయాత్ర ముగింపు సందర్భంగా వీరంతా వెళ్లారు. ఉదయం పది గంటలకే టెక్కలి నియోజకవర్గం పరిధిలోని కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ఎన్‌టీఆర్ భవన్ టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పోలుపల్లి బహిరంగ సభకు బయలుదేరారు. వీరందరికీ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావులు జెండాను ఊపి వాహన ప్రయాణం ప్రారంభించారు. వీరిలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, జీరు భీమారావు, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులతో పాటు మహిళా నాయకులు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్ దేవాది సింహద్రి, కోరాడ పెదగోవింద, చినగోవింద తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

## సమస్యలు తెలుసుకున్న సర్పంచ్ సంజీవరావు



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

హలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర ్పంచ్ కాళ్ల సంజీవరావు ప ం చా య ౖ తీ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ మేరకు ఉప్పరిపేట, సీతన్నపేట గ్రామాల్లోని సమస్యలు స్థానికుల నుంచి తెలుసుకున్నారు. త్వరలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## బలవంతం చేయబోయిన రమేష్

కోటబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని రేగులపాడు గ్రామానికి చెందిన పాతాళ అనూష (25) (ఎస్‌సి)ను అదే గ్రామానికి చెందిన కింజరాపు రమేష్ నడుంపట్టి కిందకు నెట్టి నన్ను బలవంతం చేయడానికి ప్రయత్నించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. గట్టిగా కేకలు పెట్టేసరికి దగ్గరలో ఉన్న గ్రామస్తులు రాగా నన్ను విడిచి పెట్టి వెళ్లిపోయాడని వెంటనే మా అమ్మ వరలక్ష్మి, నేను ఇరువురము రమేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఈ విషయం తెల్పగా 19-12న 8 గంటల సమయంలో మా ఇంటిలో దూరి నన్ను మా అమ్మను కులం పేరుతో దూషించి అతి కిరాతకంగా మమ్మల్ని కొట్టడంతో స్పృహ కోల్పోయామని గ్రామస్తులు వచ్చి మమ్మల్ని రక్షించారని సదరు వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆ ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టొద్దు :సిఐటియు



కాశీబుగ్గ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం లేదని అలాంటి సమాచారం మేము పై నుంచి కిందకి తాకీదులు ఇవ్వలేదని మంత్రి బొత్స సత్యన్నారాయణ పేర్కొన్నారని ఎం.మంజులకుమారి, సునీత, యూనియన్ నాయకులు అన్నారు. కానీ ఆచరణలో దానికి భిన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు 9వ రోజు సమ్మె సందర్భంగా శిబిరం నుంచి శ్రీనివాస సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్‌లో ఉన్న రికార్డులు, గాని సరుకులు గాని మరే ఇతర వస్తువులు పోయినా అందుకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారన్నారు. సీఐటియు నాయకులు, నెయ్యల మోహనరావు, రైతు సంఘం నాయకులు బి.రామకృష్ణ ఈకార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ వారికి కనీస వేతనం 26వేలు అమలు చేసి గ్రాడ్యూటీ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఇప్పటికైనా సమ్మెపట్ల ప్రభుత్వం తాత్సారం చేయకుండా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సునీత, ఆర్.భవానీ, నిర్మల, చామంతి, జ్యోతి, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



రాజాం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువనాయకులు తలే భద్రయ్య తనయుడు అందరికీ సుపరిచితుడు. డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక పాలకొండ రోడ్‌లో ఉన్న తన సన్‌రైజ్ మల్టీ హాస్పిటల్‌లో ఈ శిబిరాని న్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలకు సంబంధించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, యువతీయువకులు పాల్గొనవల్సిందిగా కోరడమైంది. ఈ శిబిరం రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందని తేల్చి చెప్పారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరపున ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, డిసెంబర్ 20, ప్రభాతవార్త

గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాలయాలను స్థాపించి దానికి అనుబంధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అవినీతికి, వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నేడు దేశమంతా కీర్తిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆముదాలవలస మండలం అక్కివరం పంచాయతీ పరిధిలోని మాసయిబుపేట మరియు కొత్తరోడ్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమ్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుగుబెల్లి నీలారావు, స్థానిక ఎంపీటీసీ తాండ్ర ధనుంజయరావు, స్థానిక నాయకులు పైడి వెంకటరమణ, గురుగుబెల్లి నవీన్ తాండ్ర రామారావు, తాండ్ర గోవిందరావు, తాండ్ర మోహన్, తాండ్ర తేజేశ్వరరావు, తాండ్ర శ్రీనివాసరావు, బెండి జయరాం తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## చేతికి అందిన కొడుకు అనారోగ్యంతో మృతి

### అండగా నిలిచిన వైఎస్సార్ బీమా

కాశీబుగ్గ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 6 సచివాలయం పూజారివీధికి చెందిన కలివరపు ప్రవీణ్‌కుమార్ (33) అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్ బీమాలో భాగంగా ఈ నెల 15వ తేదీన మృతి చెందిన కలివరపు ప్రేమ్‌కుమార్ మట్టి ఖర్చుల నిమిత్తం వార్డు కౌన్సిలర్ శంకర్ పండ చేతుల మీదుగా నామిని అయిన అతని తల్లి కలివరపు రాజేశ్వరికి 10వేలు రూపాయలు అందించడం జరిగింది. మిగిలిన 90వేల రూపాయలు నామిని అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని వెల్ఫేర్ సెక్రటరీ రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దుర్గా శంకర్‌పండ, ఎమినిటీస్ సెక్రటరీ మనీషా పండ, ఉమెన్ ప్రొటక్షన్ సెక్రటరీ ధనలక్ష్మి పాల్గొన్నారు.



# ఆడుదాం ఆంధ్రాపై సిఎం సమీక్ష

## -పాల్గొన్న కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఈనెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌తో సమీక్షించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రీడల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. గ్రామ సచివాలయం, మండల, నియోజకవర్గం జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగే ఈపోటీల్లో వాలంటీర్ల నుంచి జిల్లా కలెక్టర్ , ప్రజాప్రతినిధుల వరకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్, జడ్పీ సీఈవో ఎం.పోలినాయుడు, డిఎస్డీవో జాన్‌గాలియెట్, ఇతర అధికారులు భాగస్వామ్యమయ్యారు.

# గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమం

## - మురళీనగర్, మాధవధారలో పర్యటించిన కెకె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గంలో గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా మురళీనగర్ మాధవ ధార ప్రాంతాల్లో నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈసందర్భంగా బిటి రోడ్లు, సీసీ రోడ్లు డ్రైన్లు, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానికంగా ప్రజలను అడిగి సమస్య లను తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్య క్షులు అల్లు శంకరరావు, 51వ వార్డు కార్పొ రేటర్ రెయ్యి వెంకటరమణ, ఎస్ఈ వేణు గోపాల్ , డిఈ భరణి, ఏఈలు, మండల ఇంచార్జిలు కృష్ణారావు, మాస్టర్, అమర్‌రెడ్డి సీనియర్ నాయ కులు, బగాతి విజయ్, ఏవిఎన్ రాజు, ఆదిరెడ్డి శ్రీను, సుధాకర్ అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేసిన ఆడారి




విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ డెయిరి ఆడిటోరియం షీలా నగర్ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వెనుక నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం క్రికెట్ లీగ్ యొక్క డ్రా 14వ వార్డులో గల ప్రతి వార్డు నందు గల టీములవారీగా టీం జెర్సీలను క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొం దించేదుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆడారి ఆనంద్‌కుమార్ పనిచేస్తున్నారని తెలి పారు. ఈ పోటీల్లో పాల్గొనే 56టీమ్‌లకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుం దన్నారు. మ్యాచ్‌లో పాల్గొనే యువత అందరూ సరదా వాతవరంలో ఆడాలని క్రీడాకారులకు సూచించారు.గురువారం 89వ వార్డు చంద్రనగర్ గ్రౌండ్లో ప్రారం భమయ్యే మ్యాచ్‌కు క్రీడాకారులందరూ హాజర కావాలని తెలిపారు. నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఎ రహమాన్ జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావే గొంతిన నాగేశ్వరరావు వివిధ వార్డుల కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గృహసారథులు, జేసిఎస్ సైన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ యువత, క్రికెట్ క్రీడాకారులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు సిఎం జగన్ చింతపల్లిలో పర్యటన

## - సభకు సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం





పాడేరు,డిసెంబర్20,ప్రభాతవార్త:

ఈనెల 21వ తేదీన గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చింతపల్లిలో పర్యటించనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేసారు.సిఎం ప్రసంగించనున్న సభాప్రాంగణాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.ప్రజా ప్రతినిధులు,గిరిజనులు సభలో ఆశీనులు అయ్యేందుకు కుర్చీలను ఏర్పాటు చేసారు.అలాగే వైసిపి రంగుల టెంటులతో సభా ప్రాంగణాన్ని సర్వం సిద్ధం చేసారు.సిఎం వైఎస్ జగన్ ప్రసంగించనున్న సభా ప్రాంగణాన్ని అంతా భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేసారు.సిఎం సభా ప్రాంగణం అంతా పోలీసులు స్వాదీనం చేసుకున్నార,అలాగే హెలికాప్టర్ ప్రాంగణనాన్ని పోలీలు ఆధీనంలోకి తీసుకున్నారు.అలాగే సిఎం జగన్ సందర్శించనున్న చింతపల్లి గిరిజన సంక్షేమ హైస్కూల్ ను సైతం పోలీలు స్వాధీనం చేసుకున్నారు.సిం జగన్ పర్యటనలో చింతపల్లి మండల కేంద్రంలో పోలీసు బలగాలతో భారీ బందో బస్తు నిర్వహిస్తున్నారు.చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాలను అలాగే అడవుల నుంచి వచ్చే మార్గాలను పోలీసు బలగాలు నిఘా పెట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.సిఎం జగన్ చింతపల్లి పర్యటన సందర్భంగా సుమారు పదిహేను వందలకు పైగా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.దీంతో చింతపల్లి మండల కేంద్రం అంతా పోలీసుల వలయంలో వారి ఆధీనంలో ఉంది.అంతేకాకుండా చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.సిఎం సర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.సిఎం చింతపల్లి పర్యటన సభా ఏర్పాట్లను హెలిప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,పాడేరు ఐటిడిఎ పిఒ అబిషేక్.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,ఆర్అండ్‌బి ఈఈ బాలసుందరబాబు,స్థానిక ఎఎస్పీ వివిద శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

### సిఎం జగన్ కాన్వాయ్‌పై ట్రయల్ రన్

చింతపల్లిలో పర్యటనకు హెలికాప్టర్‌లో వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చౌడపల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సిఎం హెలికాప్టర్ దిగనుంది.హెలిప్యాడ్ ప్రదేశం నుంచి వాహనంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ కు వెళ్లనున్నారు.అక్కడ నుంచి సభావేధక వద్దకు వాహనంలో రోడ్డు మార్గంలో సిఎం జగన్ రానున్నారు.దీంతో సిఎం కాన్వయ్ వాహనాలకు సంబందించిన ట్రైయిల్ రన్ భద్రతా సిబ్బంది బుధవారం నిర్వహించారు.సిఎం జగన్ వాహనం చుట్టూ ఏవిధంగా భద్రతా సిబ్బంది ఉంటారో ఎలా వెళ్లానే దానిపై భద్రతా సిబ్బంది ట్రయిల్‌రన్ చేసారు.

### చింతపల్లిలో సిఎం వైఎస్ జగన్ పర్యటన ఇలా:

ఈనెల 21వ తేదీన అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి పర్యటించనున్నారు.గురువారం 21వ తేదీ ఉదయం 8.30 గంటలకు సిఎం నివాసంనుంచి గన్నవరం విమానాశ్రయానికి రోడ్డు మార్గంలో ఉదయం 8.50నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారని అక్కడ నుంచి విమానంలో ఉదయం తొమ్మిది గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం విమానాశ్రయం కు ఉదవయం 9.50 నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారన్నారు.విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 10గంటలకు హెలికాప్టర్‌లో అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో సిఎం వైఎస్ జగన్ బయలేదేరి ఉదయం 10.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో 10.30 నిమిషాలకు సిఎం చేరుకుంటారు.10.30 నుంచి 10.40 నిమిషాల వరకూ ప్రజాప్రతినిధులతో ఇంట్రాక్షన్ సిఎం కానున్నారు.హెలిప్యాడ్ స్థలం నుంచి 10.45 నిమిషాలకు చౌడుపల్లి గ్రామం నుంచి సిఎం రోడ్డు మార్గంలో చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ బాలురు-1 (చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదురుగా ఉన్న) వద్దకు 10.50 నిమిషాలకు సిఎం చేరుకుంటారని అక్కడ హైస్కూల్‌లో 10.50 నిమిషాల నుంచి 11.05 నిమిషాల వరకూ గిరిజన విద్యార్థులతో ముఖాముఖి సిఎం మాట్లాడిన అనంతరం విద్యార్ధులకు సిఎం వైఎస్ జగన్ ట్యాబ్‌లను అందజేయనున్నారు.అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.10 నిమిషాలకు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానం వద్దకు సిఎం చేరుకుంటారన్నారు.11.10 నుంచి 11.15నిమిషాల వరకూ కాలేజీ మైదానం చేరుకుంటారు..11.20 నిమిషాలకు సిఎం సభా ప్రాంగణం వద్దకు చేరుకుని 12.30 నిమిషాల వరకూ వివిద కార్యక్రమాలను సిఎం ప్రారంభించి ప్రసంగించనున్నారు.సిఎం ప్రసంగం అనంతరం సభావేధిక నుంచి రోడ్డు మార్గంలో చౌడపల్లి హెలికాప్టర్ ప్రదేశానికి సిఎం చేరుకుంటారన్నారు.12.40 నిమిషాల నుంచి 1.25 నిమిషాల వరకూ స్థానిక నాయకులతో సిఎం మాట్లాడనున్నారు.అనంతరం 1.30 నిమిషాలకు చౌడిపల్లి నుంచి హెలికాప్టర్‌లో విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు సిఎం జగన్ బయలుదేరి 2గంటలకు చేరుకుంటారన్నారు.2.10 నిమిషాల నుంచి విశాఖ ఏయిర్ పోర్టు నుంచి విమానంలో సిఎం గన్నవరం బయలుదేరి వెల్లనున్నారు,మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు సిఎం చేరుకుంటారు.3.10 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి సిఎం వైఎస్ జగన్ నివాషానికి 3.30 నిమిషాలకు చేరుకోనున్నారు.

# టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం

విశాఖసిటీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాకమని , ప్రస్తుతం మన రాష్ట్రానికి ఎంతో అవసరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి లో లక్షలాది మంది జనాలతో యువగళం ముగింపు సభ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ , జనసేన పొత్తు వ్యక్తి గత ప్రయోజనాల కోసంకాదని, అయిదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసమన్నారు. వైఎస్సార్ అబద్ధాలు స్థంబాలపై నిర్మితమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగన్ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడు వైసీపీ ఆరాచక పాలనపై పోరాడుతున్న నాయకులు, ప్రజలపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అందరినీ మోసం చేసుకుని వచ్చారని దుయ్యబట్టారు.ఒక్క ఛాన్స్ అని అడిగి, రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనుక్కి నెట్టారని విమర్శించారు. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక మహత్తర లక్ష్యంకోసం చేపట్టిన పాదయాత్రకు ఇబ్బందులు సృష్టించి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదన్నారు.యువతకు టీడీపీ, జనసేన అండగా నిలుస్తాయని, వారికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. అయిదేళ్లుగా వైసీపీ అక్రమ భూకబ్జాలతో ఉత్తరాంధ్ర విలవిలాడుతోందనా న్నరు. ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖను , ఈప్రభుత్వం పాలనలో గంజాయి రాజధానిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏపీకి మూడు రాజధాన్లు చెపి ్ప, అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.టీడీపీ , జనసేన ఉమ్మడి ఎని ్నకల మేనిఫెస్టోను త్వరలోనే సిద్ధంచేస్తామని ఆయన ప్రకటించారు. అమరావతి, తిరుపతిలో జరిగే రెండు సమావేశాల్లో ఏదో ఒకదానిలో పవన్ కళ్యాణ్, ఇతర టీడీపీ నేతల సమక్షంలో ప్రకటిస్తామని చెప్పారు. మహాశక్తి పథకం కింద 18 ఏళ్ల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 అందజేస్తామని ఆయన వెల్లడించారు. తల్లికి వందనం ద్వారా మహిళలకు ఏడాదికి 15వేలే, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా , బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రభుత్వ, ప్రయివేటు , స్వయంఉపాధి ద్వారా అయిదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం దా ్వరా ప్రతిరైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఆయనప్రకటించారు. ఇంటింటికి రక్షింత మంచినీరు, బీసీ ,జనరల్ కేటగిరిలోని పేదలను ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన చెప్పారు. జగన్ రెడ్డి రాజకీయాలకు తగినవాడు కాదని ఆయన విరుచుకుపడ్డారు. ప్రస్తుతం వైసీపీలో భయం మొదలైందన్నారు. వైసీపీ మునిగిపోతున్న పడవ అని, టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకమని , ప్పుడు రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

### రాక్షసరాజ్యంలో పాదయాత్ర .. ఒక విప్లవం

ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేస్తే అది పోరాటం.రాక్షస రాజ్యంలో పాదయాత్ర చేయడం ఒక విప్లవమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం భోగాపురం మండలం పోలిపల్లి లో జరిగిన యువగళం ముగింపు సభ జరిగింది. ఈ భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇదీ యువగళం ముగింపు సభ కాదు.. ఆరంభం మాత్రమే అన్నారు.యుద్ధం మొదలైందనా న్రరు.తాను మొదటి రోజే చెప్పా, సాగనిస్తే పాదయాత్ర ...అడ్డుకుంటే దండయాత్రని హెచ్చరించారన్నారు. తాడేపల్లి పా ్యలస్ గోడలు బద్దలు కొడతామని ఆయన హెచ్చరించారు. యువగళం పాదయాత్ర తాను కుప్పంలో ప్రారంభించాను, 226 రోజులు , 97 నియోజకవర్గాలు, 2100 గ్రామాలు, 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. యువగళం పాదయాత్రను ఆపేందుకు జీవో నెంబరు 1 ఈ ప్రభుత్వం తీసుకువచినా, ఆ జీవోను మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలేదని అనా న్నని చెప్పారు. నా మైక్ , వాహనం లాక్కున్న, అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఇది, ఆపేవాడు ఇంకా పుట్టలేదన్నారు. పోలీసులు, పార్టీ గూండాల్ని పంపిన యువగళం ఆపలేదు, పసుపుసైన్యాన్ని చూసి పారిపోయారన్నారు. బాంబులకే భయపడని బ్లడ్ మనది, బెదిరింపులకు భయపడతామన్నారు.చంద్రబాబు, పవన్నను చూస్తే జగన్‌కు భయమన్నారు.నన్ను చూసినా జగన్‌కి భయమేనా న్రరు. అందుకే చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు బంధించారని ఆయన విరుచుకుపడ్డారు. 53 రోజులు నిజాన్ని బంధించారు కానీ ఆఖరికి నిజమే గెలిచిందన్నారు. విజనరీ అంటే చంద్రబాబు, ప్రిజనరీ అంటే జగన్‌ది ఆయన దుయ్యబట్టారు. జగన్ ఈ మధ్య పేదలకు- పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నారు. లక్ష కోట్లు దోచిన వారు, లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వారు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవారు పేదవారా ? ఆయన ప్రశ్నించారు. జరగబోయేది జగన్ అహంకారానికి , ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధమన్నారు. జగన్ ఒక అప్పుల అప్పారావుని ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ఎన్నికలకు ముందు ఒక ఛాన్స్ అని ముద్దులు పెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆయన దుయ్యబట్టారు.జగన్ ఈ మధ్య కొత్త స్కీం తీసుకు వచ్చారు,దాని పేరు ఆడుదాం ఆంధ్రా అని, నాలుగున్నర ఏళ్లుగా ప్రజల జీవితాలతో ఆడుకున్నది సరిపోదా జగన్ ఆయన ప్రశ్నించారు. జగన్ ఐపీఎల్ టీమ్ పెడతామంటున్నారు. దీనికితోడు కోడికత్తి వారియర్స్ అని పేరు పెడితే బాగుంటుందన్నారు. ఈ టీమ్‌లో సీనియర్ బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట స్టార్ అంబటి, గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్‌స్టార్ భరత్, బూతుల స్టార్ కోడాలి నాని, పించ్ హిట్టర్ బియ్యం మధుని ఆయన విమర్శించారు.జగన్‌ది రాజారెడ్డి రాజ్యాంగం పొగరు అయితే, నాదీ అంబేద్కర్ రాజ్యాంగమన్నారు. ఇదీ ఇలా ఉండగా, కార్యకర్తల నినాదాల హోరు నడుమ నవశకం సభావేదికపైకి టీడీపీ అధినేత చంద్రబాబ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విచ్చేశారు. వీరిద్దరూ రాకతో టీడీపీ జనసేన కార ్యకర్తలు కేరింతలు అంతులేకుండా పోయింది.ఈ ఇద్దరుపై టీడీపీ, జనసేన కార్యర్తలు పూలవర్షం కురిపించారు. బాణా సంచా మోతలు, నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. ఆనందోత్సాహాలతో తమస్థానాల్లో నిలబడి అధినేతలకు అభిమాన్లు, కార్యకర్తలు స్వాగతం పలికారు . అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు నివాళులర్పించారు .ఈ దశాబ్ధంలో అతిపెద్ద వేడుకంగా ఈ సభ చరిత్ర సృష్టించిందని టీడీపీ వర్గాల్లో ఆనందం వ్యక్తంచేశారు. కనీవినీ ఎరుగని రీతిలో లక్షల్లో తరలిచ్చిన జనాన్ని చూసి టీడీపీ, జనసేన పార్టీల నేతలు ఉప్పొంగిపోయారు.

### అంచనాలకు మించి జనం

యువగళం సభకు ఆహ్వానించిన కింజరపుఅచ్చెన్నాయుడు, టిడిపిజాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు, యువనాయకులు నారాలోకేష్‌కు, టిడిపి పెద్దలు, తెలుగుమహిళలు, తెలుగుదేశం కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక నమస్సుమాంజలి అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. పిఎసి చైర్మన్‌నాదెండ్ల జోహార్,జనసేన శ్రేణులు, వీరమహిళలకు శుభాభివందనం, సోదరుడు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనన్ను సభకు ఆహ్వానించినప్పుడు నేను ఒక్కటే చెప్పాను,226 రోజులు, 3132 కి.మి.నడిచినందువల్ల యాత్ర ముగింపుసభలో ఆయనే ఉండాలి అన్నాను. నువ్వుఉండాలని లోకేష్ ఆహ్వానించాను,నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవజ్ఞుడు చంద్రబాబు నన్నుకోరడంతో ఇక్కడకు వచ్చానన్నారు. లోకేష్ యువగళం జగన్లఆంటి ఆషామాజీ పాదయాత్రకాదు, మాటల యాత్రకాదు,చేతల యాత్ర. ఈ సందర్భంగా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. నేను నడుద్దామంటే నడిచే పరిస్థితి లేదు. పాదయాత్ర వల్ల చాలా మంది కష్టసుఖాలు తెల్సుకోవచ్చు. అలలాంటి అవకాశం నాకు రానందుకు భాధపడుతున్నాను, గాని లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసినందుకు ఆనందంగా ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పొట్టిశ్రీరాములు బలిదానం త్యాగ ఫలం , భారతదేవానికి స్ఫూర్తినిచ్చిన నేల ఇదన్నారు.గతంలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఉమ్మడి ఏపికు రావాలి ఉవ్విళ్లూరే వారు.ఐఎస్ అకాడమీల్లో ఎపి మోడల్ స్టేట్ వెళ్ళాలని చెప్పేవారు, ఇప్పుడు ఎందుకు వెళ్ళకూడదో జగన్‌మోడల్ చూపిస్తున్నారన్నారు.

### -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ

-పాదయాత్ర అన్ని వర్గాల ప్రజల మధ్య విజయవంతంగా కొనసాగింది. ఇది యువగళం పాదయాత్ర ముగింపు సభ కాదు అని వైసిపి అంతియాత్రకు ఆరంభ సభ అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు వైసిపిలో తమకు జరిగిన అన్యాయం. ఇబ్బందులను గుర్తుపెట్టుకోవాలని, 1982లో ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపునకు కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా విశేష స్పందన వచ్చిందన్నారు.అధే విధంగా నేడు యువగళం పాదయాత్రకు అంతటి విశేష స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని బాలకృష్న అన్నారు. యువనేతకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలిపారు. పవన్‌కళ్యాణ్ తన జీవితాన్ని సినిమాకే కాకుండా ప్రజా సమస్యలపై పోరాటానికి అధికంగా కేటాయించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు తన విజన్‌తో ఐటి, డ్వాక్రాను తీసుకొచ్చారన్నారు. ప్రపంచ దేశాలకు చంద్రబాబు తన విజన్‌ను పరిచయం చేసారన్నారు. జగనో ్మహనరెడ్డి రాష్ట్రానికి హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, విధ్వంసాలు, కూల్చివేతలను పరిచయం చేసారని ఎద్దేవా చేసారు. జగన్‌మోహానరెడ్డి రాష్ట్రాభివృద్ధిని నిర్వీర్యం చేసి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసాడన్నారు.రానున్న ఎన్నికల్లో సుపరిపాలనకు స్వాగతం పలకాలని, ఎవరికీ భయపడాల్సిన పనిలేదన, రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రజలంతా నడుం బిగించాలని, ఎవడు అడ్డొస్తాడో మేం చూస్తా- మీరు ముందడుగు వేయండన్నారు.

### -టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, కింజరాపు అచ్చెన్నాయుడు:

నేల ఈనిందా-ఆకాశానికి చిల్లుపడిందా-భిమిలి నుంచి సముద్రం పోఇపల్లికి వచ్చిందా అన్నట్టు సభాప్రాంగణానికి జనం తరలివచ్చారని కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నారాలోకేష్ చంద్రబాబు వారసుడేకాదు..రాజకీయ పరిణతి కలిగిన నాయకుడని కుప్పం సభలోనే చెప్నాడు, పాదయాత్రలో నారాలోకేస్ బలమైన సైనికుడు అని కూడా రుజువు చేసాడని, జగన్మోహనరెడ్డి పాదయాత్రకు మేం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, యువగళంపై సైకో జగన్మోహన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించాడో రాష్ట్రమంతా చూసిందని, పాదయాత్రద్వారా ప్రజల్లో ఎండగట్టాడు...యువతకు భరోసానిచ్చాడన్నారు. చంద్రబాబు పైసా అవినీతి చేయకపోయినా జగన్మోహనరెడ్డి అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైళ్ల పెట్టాడని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌కలుస్తారని వైసిపి సైకోలు ఊహించలేదన్నారు. మూర్ఖుడు జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించడానికి టిడిపి, జనసేన ఏకం కావాల్సిన చారిత్రాత్మ అవసరం ఏర్పడిందన్నారు.

### నవశకం బహిరంగ సభలో

### పెందుర్తి జనసేన ఇన్‌చార్జి పంచకర్ల రమేష్‌బాబు

యువగళం ద్వారా రాష్ట్రానికి దశ, దిశ చూపేందుకు నారా లోకేస్ అనేక అడ్డంకులు దాటారని, రాష్ట్రాన్ని బాగుచేయాలనే సంకల్పంతో టిడిపి, జనసేన నాయకులు ఒక్కటయ్యారన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించడమే ప్రధాన అజెండాగా ముందకు కదులుతున్నారు. ఉత్తరాంధ్రను రాజధానిగా చేస్తానని ఉద్యోగం. ఉపాధి, పరిశ్రమలు తీసుకురాకపోగా మా ప్రాంతాన్ని దోచుకుని, దాచుకున్నారని ఆరోపించారు. పెట్టుబడుల సదస్సు పెట్టి రూ.18. 5లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పి ఒక్క పరిశ్రమకూడా పెట్టలేదని విమర్శించారు. పరిశ్రమలు ఎక్కడ అని అడిగితే పరిశ్రమల శాఖ మంత్రి కోడిగుడ్డ అని వాగుతున్నాడని పేర్కొన్నారు.

### -శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి

యువగళాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబుపై తప్పుడు కేసుపెట్టి 53 రోజులు జైల్లోపెట్టారని, భునేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలికార్యక్రమంతో నిజమే గెలిచిందన్నారు. అనేక రకాల ఆంక్షలు, ఆటంకాలతో యువగళాన్ని అడ్డుకోవాలని వైసిపి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు.యువత, ఎస్సీ,ఎస్టీ,మహిళ, మైనార్టీలకు యువనేత లోకేష్ భరోసా కల్పించారన్నారు.

# విశాఖలో అపూర్వ సమ్మేళనానికి ఏర్పాట్లు

## -ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజి కె వై) ద్వారా శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో గురువారం జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అన్నీ ఏర్పాట్లు చేసినట్టు ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ నేపధ్యంలో గురువారం సీడాప్ చైర్మన్ ఎస్ శ్యామ్‌ప్రసాద్ రెడ్డితో కలిసి విశాఖ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చిల్డ్రన్స్ ధియోటర్స్ వద్ద ఏర్పాట్లు పరిశీలించి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా స్కిల్ డెవలప్మెంట్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. దీనిలో భాగంగానే ఆయన కలలను సాకారం చేయుటకు ప్రతి ఒక ్కరూ కృషి చేశారన్నారు. అనంతరం చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఇప్పటివరకు 31రంగాల్లో 66,125మంది శిక్షణ పొందితే 44,749మంది ఆయా రంగాల్లో స్థిరపడటం ప్రభుత్వం కృషి అన్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 17,242మంది శిక్షణ పొందితే 13,681 మంది 24రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎం. విజయకుమార్, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు కె. కళ్యాణి ఎస్ రమణమూర్తి, మార్టిన్ లూథర్, ప్రాజెక్ట్ ఇమ్మి మేంటేషన్ ఏజెన్సీలు పాల్గొన్నారు.




21-12Pg10fVS:Layout 1 1/1/02 6:20 AM Page 1





# ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు 10 ఫ్రాంచైజీలు సిద్ధం

## వేలంలో 77 మందిని కొనుగోలు చేసిన టీమ్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలం దుబాయ్ వేదికగా ఘనంగా జరిగింది. మొత్తం 333 మంది ఆటగాళ్లు బరిలో నిలవగా, ఆయా ఫ్రాంచైజీలు 77 మందిని వేలంలో కొనుగోలు చేశాయి. ఆస్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రికార్డు స్థాయి ధర పలికాడు. అలాగే కొత్త ఆటగాళ్లకు కూడా వేలంలో భారీగా రేటు పలికడం విశేషం. వేలం ముగిసిన అనంతరం ఏ జట్టులో ఎవరు ఉన్నారో అనేది వెల్లడైంది.

**హైదరాబాద్ సన్ రైజర్స్ టీమ్**

సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీశ్ కుమార్‌రెడ్డి, అభిషేక్‌శర్మ, మార్కో జాన్సన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, షాబాజ్ అహ్మద్, భువనేశ్వర్ కుమార్, ఫజల్ హక్ ఫారూఖీ, టి నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, కమిన్‌స, ట్రావిస్ హెడ్, జయదేశ్ ఉనద్కత్, వనిందు హసరంగ, ఆకాశ్ సింగ్, సుబ్రమణ్యన్ ఉన్నారు.

**ముంబాయి ఇండిన్స్ టీమ్**

ముంబయి ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, డేవాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ తెందూల్కర్, రొమారియో షెఫర్డ్, షామ్స్ ములానీ, నేహాల్ వధేరా, జస్‌ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పీయూష్ చావ్లా, అకాశ్ మధ్వాల్, బెరెన్ డార్ఫ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షాన్ మధుశంక, నువాన్ తుషారా, శ్రేయస్ గోపాల్, అన్షుల్ కంబోజ్, నమన్ దిర్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మలు ఉన్నారు.

**చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో..**

ఎంఎస్ ధోనీ (కెప్టెన్), డేవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వి, శార్దూల్ ఠాకూర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రచిన్ రవీంద్ర, అరవెల్లి అవనీష్‌రావు, అజింక్య రహానె, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్, మొయిన్ అలీ, శివమ్ దూబే, నిశాంత్ సింధు, అజయ్ మధ్వల్, రాజ్యవర్ధన్ హంగార్గేకర్, దీపక్ చాహర్, మహీశ్ తీక్షణ, ముఖేశ్ చౌదరి, ప్రశాంత్ సోలంకి, సీమర్‌జిత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, మతిశా పతిరన ఉన్నారు.

**దిల్లీ క్యాపిటల్స్ టీమ్**

దిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లో రషభ్ పంత్, డేవిడ్ వార్నర్, పృథ్వీ షా, యశ్‌ధూల్, అభిషేక్ పొరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబె, విక్కీ ఓస్వాల్, అన్రిచ్ నోర్జ్జే, కులదీప్ యాదవ్, లుంగి ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ, ముఖేశ్ కుమార్, కుమార్ కుశాగ్ర, జాయ్ రిచర్డ్ సన్, హ్యారీ బ్రూక్, సుమిత్ కుమార్. షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, సాత్విక్ చికార, రిషిక్‌దార్ ఉన్నారు.

**గుజరాత్ టైటాన్స్ టీమ్**

గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో డేవిడ్ మిల్లర్, శుభమన్ గిల్ (కెప్టెన్) మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాతియా, మహ్మద్ షమి, నూర్ అహ్మద్, సాయి కిషోర్, రషీద్ ఖాన్, జోష్ లిటిల్, మోహిత్ శర్మ, స్పెన్సర్ జాన్సన్, షారూఖ్ ఖాన్, ఉమేశ్ యాదవ్, రాబిన్ మిజ్, సుషాతంత్ మిశ్రా, కార్తిక్ త్యాగి, అజ్మతుల్లా ఒమర్జాయ్, మనవ్ సుతార్‌లు ఉన్నారు.

**కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్**

కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో నితీశ్ రాణా, రింకు సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జేసన్ రాయ్, అనుకుల్ రాయ్, అండ్రె రసెల్, వెంకటేశ్ అయ్యర్, సుయాశ్ శర్మ, హర్షిత్ రాణా, సునీల్ నరైన్, వైభవ్ అరోడా, వరుణ్ చక్రవర్తి, మిచెల్ స్టార్క్, ముజీబుల్ రెహ్మాన్, రూథర్ ఫోర్డ్, అటిస్కన్, మనీశ్ పాండే, కేఎస్ భరత్, చేతన్ సకారియా, అగస్త్య రఘువన్షి, షకిబ్ హుస్సేన్, రమణ్‌దీప్ సింగ్‌లు ఉన్నాయి.

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్**

ఈ టీమ్‌లో కేఎల్ రాహుల్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, క్వింటన్ డికాక్, నికోలస్ పూరన్, అయుష్ బదౌని, దీపక్ హుడా, కృష్ణప్ప గౌతమ్, కృనాల్ పాండ్య, కైల్ మేయర్స్, మార్కస్ సాయినిస్, ప్రేరక్ మన్కడ్, యుధ్‌విర్ సింగ్, మార్క్ వుడ్, మయాంక్ యాదవ్, మోసిన్ ఖాన్, రవిబిష్ణోయ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, నవీనుల్ హక్, వివమ్ మావి, ఎం సిథార్ధ్, డేవిడ్ విల్లే, అర్షిన్ కులకర్ణి, అష్టన్ టర్నర్, మహ్మద్ అర్షద్ ఖాన్‌లు ఉన్నారు.

**పజాబ్ కింగ్స్**

పంజాబ్ కింగ్స్‌లో శిఖర్ ధావన్ (కెప్టెన్), జితేశ్ శర్మ, జానీ బెయిర్ స్టో, ప్రభ్ సిమ్రన్ సింగ్, లివింగ్ స్టోన్, హర్‌ప్రీత్ భాటియా, అథర్వ తైడే, రిషి ధావన్, సామ్ కరణ్, సికిందర్ రజా, శివమ్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్షదీప్ సింగ్, కాగిసో రబాడ, నాథన్ ఎలిస్, రాహులన చాహర్, విద్వత్ కావేరప్ప, హర్షల్ పటేల్, రిలీ రొసోవ్, క్రిస్ వోక్స్, శశాంక్ సింగ్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, అషుతోష్ శర్మ, ప్రిన్స్ చౌదరి, టోనీ త్యాగరాజన్ ఉన్నారు.

**రాజస్థాన్ రాయల్స్ టీమ్**


ఈ టీమ్లోఓ సంజు శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, హెట్‌మయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, కునాల్ రాథోడ్, డొనొవాన్ పెరేరా, రవిచంద్రన్ అశ్విన్, కులదీప్ సేన్, నవదీప్ సైని, ప్రసిద్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్డ్, యుజువేంద్ర చాహల్, అడమ్ జంపా, అవేశ్‌ఖాన్, రోవ్‌మన్ పావెల్, శుభమ్ దూబె, నాంద్రీ బర్గర్, టామ్ కోహ్లర్ కాడ్‌మోర్, అబిద్ ముస్తాక్

**రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్**

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మ్యాక్స్‌వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తిక్, సుయాశ్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లామ్రోర్, కర్ణ్ శర్మ, కామెరూన్ గ్రీన్, మనోజ్ భాంగే, మయాంక్ దగార్, వైశాఖ్ విజయ్‌కుమార్, అకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, లాకీ ఫెర్గూసన్, టామ్ కరన్, సౌరభ్ చౌహాన్, స్వప్నిల్ సింగ్ ఉన్నారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.